ప్రజాశక్తి

మంగళవారం 18 మార్చి 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

తొలిరోజు స్వల్ప అవాంతరాలు

- పదో తరగతి పరీక్షలు ప్రారంభం
- గుంటూరు, తెనాలిలో ఉపాధ్యాయులపై చర్యలు
- పరీక్షా కేంద్రాలను సందర్శించిన కలెక్టర్లు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

ఒకటి రెండు ఘటనలు మినహా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. గుంటూరు జిల్లా వ్యాప్తంగా 27,653 మంది విద్యార్థులకుగాను 27,455 మంది హాజరయ్యారు. 198 మంది గైర్హాజరయ్యారు. అదే విధంగా ఓపెన్ స్కూల్ పరీక్షలకు సంబంధించి 12 మందికిగాను 9 మంది హాజరయ్యారు. గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి గుంటూరు బ్రాడీపేటలోని శారదా నికేతన్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. అలాగే రాష్ట్ర పరిశీలకులు పి.పార్వతి 8 పరీక్షా కేంద్రాలను, ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కె.వి.శ్రీనివాసులురెడ్డి రెండు పరీక్షా కేంద్రాలను, డిఇఒ ఐదు కేంద్రాలను సందర్శించి పరీక్షల సరళిని పరిశీలించారు. కాగా గుంటూరు హిందూ కాలేజి హైస్కూల్ సెంటర్ వద్ద తల్లిదండ్రులు, ఓపెన్ స్కూల్ పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్‌కు మధ్య వాగ్వాదం జరిగింది. ఉదయం 8 గంటల

2లో

గుంటూరులో ఆగ్జీలియం స్కూల్ వద్ద పరీక్షకు హాజరైన విద్యార్థులు

గుంటూరు, నరసరావుపేటలో పరీక్ష కేంద్రాలను సందర్శిస్తున్న కలెక్టర్లు ఎస్.నాగలక్ష్మి, పి.అరుణ్‌బాబు

తెలుగుకు బదులు సంస్కృతం ప్రశ్నాపత్రం

ప్రజాశక్తి - తెనాలి

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో తొలిరోజే అపశృ దొర్లింది. ఇన్విజిలేటర్ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థిని తీవ్ర ఆందోళనకు గురైంది. ఎంఇఒ డాక్టర్ మేకల లక్ష్మీనారాయణ వివరాల ప్రకారం... స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతున్న కె.ధనుశ్రీ ఐతానగర్ ఎన్ఎస్-ఎస్ఎం హైస్కూల్ రూమ్ నంబర్ 3లో పరీక్షకు హాజరైంది. వాస్తవానికి బాలిక తెలుగు పేపర్ రాయాల్సి ఉండగా ఇన్విజిలేటర్ ఆ బాలికకు సంస్కృతం పేపర్ ఇచ్చారు. బాలిక కూడా పరీక్ష పూర్తి చేసింది. తెలుగు వంద మార్కులకు పరీక్ష రాయాల్సి ఉండగా, సంస్కృతం పేపర్లో 30 మార్కులు సంస్కృతం, 70 మార్కులు తెలుగు ఉంటాయి. దాని ఆధారంగా బాలిక 70 మార్కులు తెలుగుకు ఆన్సర్ చేసింది. చివర్లో గమనించిన ఇన్విజిలేటర్ బాలికను ప్రశ్నించడంతో విషయం బయటపడింది. అప్పటికే సమయం పూర్తి కావడంతో బాలిక స్కూల్ యాజమాన్యానికి ఫోన్ చేయడం, వారు బాలిక తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారొచ్చి ఇన్విజిలేటర్‌ను ప్రశ్నించినట్లు సమాచారం. ఎంఇఒ లక్ష్మీనారాయణ పరీక్ష కేంద్రానికి చేరుకొని ఇన్విజిలేటర్ నీలిమ ప్రశాంతి నుంచి వివరణ తీసుకుని జిల్లా విద్యాధికారికి పంపించారు. విద్యార్థికి ఎలాంటి ఇబ్బంది ఉండదని, ఇన్విజిలేటర్పై క్రమ శిక్షణ చర్యలు డీఈవో తీసుకుంటారని ఆయన చెప్పారు.

రూ.1534 కోట్లతో జిఎంసి బడ్జెట్

ఆమోదించిన స్టాండింగ్ కమిటీ

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు, కమిషనర్

గుంటూరు నగరపాలక సంస్థకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి 1534.27 కోట్ల అంచనాలతో బడ్జెట్‌కు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. ప్రారంభ నిల్వ రూ.670.23 కోట్లుగా కాగా, మరో రూ.860.04 కోట్ల ఆదాయ అంచనాలతో బడ్జెట్‌ను ఆమోదించారు. మేయర్ రాజీనామా ప్రకటించిన నేపథ్యంలో తాత్కాలిక అధ్యక్షులుగా స్టాండింగ్ కమిటీ సభ్యులు కొమ్మినేని కోటేశ్వరరావును ఎన్నుకొని సమావేశం నిర్వహించారు. గుంటూరు నగరంలో వార్డుల వారీగా సమగ్రాభివృద్ధికి దోహదపడేలా, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా సుమారు 361 పనులకు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఆమోదించినట్లు కోటేశ్వరరావు తెలిపారు. సమావేశంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, దాసరి లక్ష్మీదుర్గ, ముప్పవరపు భారతి, సూకవరపు బాలాజీ, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమిషనర్లు పాల్గొన్నారు.

9 మంది గంజాయి విక్రేతలు అరెస్టు

1.9 కిలోల సరుకు స్వాధీనం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

గంజాయి విక్రయిస్తున్న 9 మందిని మంగళగిరి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. ఈ మేరకు వివరాలను మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో రూరల్ సిఐ వై.శ్రీనివాసరావు, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ సోమవారం వెల్లడించారు. కాజా గ్రామానికి చెందిన యువకులు కొంతకాలంగా గంజాయి విక్రయి స్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు బృందాలుగా ఏర్పడి నిఘా ఉంచారు. కాజా గ్రామ పరిధిలోని నంబూరు కెనాల్ వద్ద యువకులు గంజాయి విక్రయి స్తున్నట్లు సమాచారం అందడంతో వెళ్లి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. ఒకరు పరార య్యారు. పట్టుబడ్డ వారినుండి రూ.95 వేల విలువ కలిగిన కిలో 900

2లో

సెంటు భూమిలో పైరు కూడా ఎండకూడదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రబీకి సంబంధించి వారాబందీ అమలు నేపథ్యంలో సాగు నీరు అందని కారణంగా సెంటు భూమిలో పంట సైతం ఎండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. మండల స్థాయిలో కరువు పర్యవేక్షణ సెల్ ప్రారంభించాలన్నారు. ఈ మేరకు అధికారులతో నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఆయన సోమవారం సమీక్షించారు. పంచాయతీ నిధులతో గ్రామాల్లో తాగు నీటి సరఫరా చేయాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సందర్శకులకు తాగు నీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. పీ-4 సర్వే 95 శాతం, వర్క్ ఫ్రం హోం 45 శాతం పూర్తయ్యాయన్నారు. పీ-4 కన్సల్టెన్సీ సర్వేలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చూడాలన్నారు. ఈ నెలాఖరు లోగా రైతు రిజిస్ట్రేషన్లు 60 శాతం పూర్తి చేయాలన్నారు. ఈ నెలలో రెండు దఫాలుగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నామని తెలిపారు. మార్చి 19-22 వరకూ మరియు 25-28 వరకూ మొత్తం 8 రోజుల పాటూ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తామని, 20 వేల మంది బాలలకు ఆధార్ నమోదు చేపట్టాలని చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 3 పంట కుంటలు ప్రారంభించేలా చూడాలని, ఒక్కోదానికి 20 మంది కూలీలకు చొప్పున ఉపాధి కల్పించాలని ఆదేశించారు. మార్చి నెలాఖరు నాటికి జిల్లాలో వంద రోజుల ఉపాధి హామీ పని పూర్తి చేసుకున్న కుటుంబాల సంఖ్య 20 వేలు దాటాలని, సగటు కూలి రూ.300 అందించేలా పనులు చేయించాలని చెప్పారు.

2లో

శనగ పంట కొనుగోలు కేంద్రం కోసం నిరసన

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు మార్కెట్ యార్డులో శనగల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ జిల్లాలో శనగల కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని, రూ.7 వేల మద్దతు ధర ఇవ్వాలని కోరారు. ఈ సంవత్సరం రబీ సీజన్లో రైతులకు 25 శాతం సబ్సిడీ మీద క్వింటాళ్ రూ.7,150కు ప్రభుత్వం శనగలు అందించిందని, కానీ ఇప్పుడు శనగలు క్వింటాళ్ రూ.5,650 ధర ఇవ్వటం అన్యాయమని అన్నారు. అదేవిధంగా మిర్చి, పొగాకు ధరలు కూడా తీవ్రంగా పతనమయ్యాయని, మిర్చి క్వింటాళ్ రూ.20 వేలు, పొగాకు రూ.15 వేల మద్దతు ధరకు ప్రభుత్వం కొనాలని కోరారు. గుంటూరు ఛానల్ పొడిగింపునకు భూ సేకరణ నిమిత్తం రూ.100 కోట్లు చెల్లించారని, వెంటనే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. నల్లమడ వాగు ఆధునీకరణకు నిధులు కేటాయించి, పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ పి.శంకర్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. రైతుసంఘం మండల కార్యదర్శి కె.వెంకటశివరావు, నాయకులు డి.రమేష్‌బాబు, జె.రామారావు, ఎన్.రాజేంద్ర, డి.శ్రీనివాసరావు, పి.శేషగిరిరావు, షమీ, ఎం.లక్ష్మి, టి.గాబ్రియేల్ పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

వచ్చే నెలలోగా పరిహారమివ్వాలి

పసుపు పంట దగ్ధం ఘటనపై సబ్‌కలెక్టర్‌కు రైతు, పసుపురైతు సంఘాల వినతి

ప్రజాశక్తి - తెనాలి

దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు కనీసం ఏప్రిల్ మొదటి వారంలోనైనా పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీ పసుపు రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకర్‌రావు డిమాండ్ చేశారు. ఈ సమస్యపై సోమవారం రైతు సంఘం, పసుపు రైతుల సంఘం నాయకులు సబ్ కలెక్టర్ సంజనా సింహకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ గతాదేది జనవరి 19న శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పసుపు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతు సంఘం పోరాట ఫలితంగా రైతులకు క్వింటాళ్‌కు రూ.7వేలు చొప్పున పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం ఒప్పుకుందని, దాని పురోగతిపై సబ్ కలెక్టర్‌ను కలిసినట్లు చెప్పారు. 296 మంది పసుపు

2లో

రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.24 (మంగళవారం - సాయంత్రం)

సహర్ : 4.57 (బుధవారం - ఉదయం)

సెంటు భూమిలో పైరు కూడా ఎండకూడదు

(మొదటి పేజీ తరువాయి)

రహదార్ల వెంట చెత్త కనబడితే సంబంధిత పంచాయతీ సెక్రటరీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హరిత రాయబారులు వారానికి 3 రోజుల పాటు ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించాలన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని గ్రామాల్లో 100 శాతం పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలలో పేదలకు 3,56,000 రోజుల ఉపాధి కల్పించాలన్నారు. పప్పు, శనగ కొనుగోలు కోసం రైతుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరెకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో మురళి, సీపీఓ జి.శ్రీనివాస్, డీపీవో విజయ భాస్కర్‌రెడ్డి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వెంకట్‌రెడ్డి, డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి, హౌసింగ్ పీడీ వేణుగోపాల రావు, జిల్లా వ్యవసాయ అధికారి మురళి, పశు సంవర్ధక అధికారి కాంతారావు, జిల్లా ఉద్యాన అధికారి రమణారెడ్డి పాల్గొన్నారు.

9 మంది గంజాయి విక్రేతలు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

గ్రాముల గంజాయిని, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. ముఠా సభ్యుల్లో చిలకలపూడి భాను ప్రసాద్ అనే వ్యక్తి ఒరిస్సా రాష్ట్రంలోని ఇచ్ఛాపురం కొండ ప్రాంతాలకు వెళ్లి అక్కడ నుంచి గంజాయిని తెచ్చి 20 గ్రాముల చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి చుట్టుపక్కల ప్రాంతాల్లో మరి కొందరితో కలసి గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిపారు. నిందితుల్లో కొంతమందిపై ఇప్పటికే కేసులున్నాయని, పట్టుబడ్డ అందర్నీ రిమాండ్‌కు పంపుతామని తెలిపారు. గంజాయి విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని, వరుసగా మూడు కేసులు నమోదైతే పీడీ యక్ట్ కింద నమోదు చేస్తామని మంగళగిరి హెచ్చరించారు. కార్యక్రమంలో డి.శ్యామ్, సిహెచ్ శేఖర్‌బాబు, చలమారావు, సాగర్ బాబు, రాము, వేమన్న కుమార్, సురేష్ పాల్గొన్నారు.

వచ్చే నెలలోగా పరిహారమివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు రూ.15 కోట్లు బీమా మంజూరైందని, మరో 173 మంది రైతులు, ట్రేడర్ల పరిస్థితిపై త్వరలో స్పష్టత రానుందని సబ్‌కలెక్టర్ చెప్పారన్నారు. కోల్డ్ స్టోరేజ్‌కు సంబంధించి కొంత సరుకు ప్రమాదంలో దగ్ధమైందని, దానికి సంబంధించి పరిహారం, బిల్డింగ్ ఫండ్‌కు సంబంధించి పరిహారంపైనా స్పష్టత రావాల్సి ఉందని చెప్పారని, ఏదైనా ఏప్రిల్ మొదటి వారంలోగా రైతులకు పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుసంఘం బాపట్ల జిల్లా నాయకులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ ప్రభుత్వంతో చర్చలు జరిగినప్పుడు క్వింటాళ్‌కు రూ.7 వేల ధర అంగీకారం కాకున్నా, సమస్య త్వరితగతిన పరిష్కారం అవుతుందని ధోరణిలో అంగీకరించినట్లు చెప్పారు. ఇప్పటికీ పరిహారం చెల్లింపులో జాప్యాన్ని ప్రశ్నించారు. పసుపు రైతుల సంఘం సభ్యులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదం ద్వారా పసుపు రైతులు నష్టపోగా, తదుపరి వచ్చిన వరదల కారణంగా మరింత అప్పులలో కూరుకుపోయారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిహారం చెల్లింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పసుపు రైతుసంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మహిళలు భద్రతకు 'శక్తి' యాప్ రక్షణ కవచం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు,బాలికల భద్రత కొరకు శక్తి యాప్ ను ప్రవేశపెట్టడం జరిగిందని ఎస్.పి కె.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమానికి వచ్చిన మహిళలకు ఎస్.పి స్వయంగా శక్తి కరపత్రాలు పంచి వాటి ప్రాముఖ్యతను వివరించారు. మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో యాప్ దోహదం చేస్తుందన్నారు. ప్రతి మహిళ, గృహిణి విద్యార్థినీలు, బాలికలు తమ ఫోన్ లో శక్తి యాప్‌ను నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం, సహకారం పొందాలన్నారు. ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ నకు డయల్ 112 నెంబరుకు చేరుతుందని వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. యాప్ పని చేసే తీరు వివరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి జెవి సంతోష్ , మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్.పి వెంకట రమణ , సిఐ సుభాషిణి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : పల్నాడు కలెక్టర్

గ్రీవెన్స్ 136 దరఖాస్తులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదేశించారు. కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 136 అర్జీలను

అర్జీదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

స్వీకరించారు. జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మండలాలలో జరుగుతున్న సర్వేల పురోగతిని పర్యవేక్షించాలన్నారు.

పంట కాల్వను పూడ్చారు

మండ్రు వెంకటేశ్వరరావు, యువరైతు, ఉమ్మడివరం



గ్రామ రాజకీయ వివాదాల నేపథ్యంలో నా పొలం పక్కనే ఉన్న పొలం రైతులు వలేటి చెంచయ్య, హనుమంతరావులు అక్రమంగా ఏళ్ల తరబడి ఉన్న పంట కాల్వను పూడ్చి వేశారు. ఇదేమని ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నారు. పోలీసులకు, రెవెన్యూ అధికారులకు విన్నవించినా పరిష్కారం కాలేదు. మరి కొద్ది రోజుల్లో చేతికి రావాల్సిన 3 ఎకరాల మొక్కజొన్న పంట నీళ్లు లేక ఎండి ముఖం పట్టింది. లక్షకు పైగా అప్పులు చేసి పెట్టుబడి పెట్టాను. జిల్లా కలెక్టర్ నాకు న్యాయం చేయాలి.

పట్టాలు మంజూరు చేయండి

అల్లూరిపాలెం ఎరుకుల కాలనీ వాసుల వినతి

1969లో అప్పటి ప్రభుత్వం ఎరుకుల కాలనీ ఏర్పాటు చేసి 79 కుటుంబాలు నివాసం ఉండేందుకు హక్కులు కల్పించడంతో పాటు 30 కుటుంబాలకు పెంకుటిళ్లను నిర్మించిందని, కమ్యూనిటీ హాల్ కొరకు కొంత స్థలం కేటాయించారని అయితే ఆ స్థలంలో ఎటువంటి నిర్మాణం చేపట్టక పోవడంతో కాలనీ వాసులు నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నాము. కాల క్రమంలో కాలనీకి చెందిన మరో స్థలంలో 2 విడతలుగా రూ 40 లక్షల ప్రభుత్వ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి అయింది. గ్రామ రాజకీయ నాయకుల ప్రోద్బలంతో రెవెన్యూ అధికారులు కమ్యూనిటీ స్థలం కబ్జా చేశారంటూ కాలనీ వాసులను ఇబ్బందులకు గురి



చేస్తున్నారు. నరసరావుపేట మండలం అల్లూరివారిపాలెం గ్రామానికి చెందిన వీరు సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మాజీ సర్పంచ్ కుంబా పొలయ్య మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ కొరకు కేటాయించిన స్థలంలో నిర్మాణం చేపట్టక పోవడం పూర్వీకుల నుండి అనుభవిస్తున్న నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం కేటాయించిన కమ్యూనిటీ స్థలంలో నివాసాలు ఏర్పాటు చేసుకుని నివసిస్తున్నామన్నారు.

మునిసిపల్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మున్సిపాల్టీలో పారిశుధ్య విభాగంలో నాలుగేళ్ల నుండి ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న 54 మంది కార్మికులకు వేతనాలు సరిగా అందక ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ వర్కర్స్-ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ అన్నారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిలార్ మసూద్ మాట్లాడుతూ కార్మికుల

పేర్లు ఆప్కాస్‌లో నమోదైనా అరకొర వేతనాలే ఇస్తున్నారని, విధుల్లో చేరిన 14 నెలలకు మొదటిసారి వేతనాలు ఇచ్చారని పిఎఫ్, ఇఎస్ఐ మినహాయించినా కార్డులు మాత్రం ఇవ్వలేదని వివరించారు. కాంట్రాక్ట్ కార్మికులతో పాటు రూ.21 వేల జీతం ఇవ్వాల్సి ఉండగా ఈ నాలుగేళ్లలో 4 నెలలు మాత్రమే రూ.10 వేలు వచ్చాయన్నారు. ఇంజినీరింగ్ విభాగంలోని ఔట్సోర్సింగ్ కార్మికులతో పాటు సమాన వేతనాలు ఇవ్వాల్సి ఉండగా ఇందుకు విరుద్ధంగా నెలకో విధంగా రూ.3 , 5, 6 వేలు ఇస్తున్నారన్నారని తెలిపారు. దీనికితోటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపివేశారన్నారు. కొబ్బరి నూనె, చెప్పులు, సబ్బులు ఇవ్వడం లేదన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీను, దేవదానం, సమాధానం, ఇంద్రయ్య, వీరయ్య, మల్లీశ్వరి పాల్గొన్నారు.

తొలిరోజు స్వల్ప అవాంతరాలు

(మొదటిపేజీ తరువాయి)

తర్వాత విద్యార్థులు, తల్లిదండ్రులు అక్కడికి చేరుకోగా అక్కడ విద్యార్థుల రోల్ నంబర్లకు సంబంధించి బోర్డులు ఏర్పాటు చేయలేదని, సౌకర్యాల కల్పన సరిగా లేదని తల్లిదండ్రులు వాగ్వాదానికి దిగారు. పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారి ప్రశ్నాపత్రాలు తేవటానికి పోలీసుస్టేషన్‌కు వెళ్లారు. దీంతో అదే పరీక్షా కేంద్రంలో ఓపెన్ స్కూల్ టెన్త్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తల్లిదండ్రులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. విషయం తెలుసుకున్న డిఇఒ సదరు ఓపెన్ స్కూల్ సిఎస్‌ను పరీక్షల విధుల నుండి తొలగించి షోకాజు నోటీసులు జారీ చేశారు. అదే విధంగా తెనాలి పట్టణం, ఐతా నగర్‌లోని ఎన్ఎస్ఎస్ఎం పురపాలక ఉన్నత పాఠశాలలో 70 మార్కుల తెలుగు కాంపోజిట్ కోర్స్(03 టి)కి బదులుగా వంద మార్కుల తెలుగు ప్రశ్నాపత్రం ఒక విద్యార్థికి ఇచ్చిన ఇన్విజిలేటర్‌ను డిఇఒ సస్పెండ్ చేశారు. సిఎస్‌ను, డిపార్ట్‌మెంట్ అధికారిని సంజాయిషీ కోరారు.

పల్నాడు జిల్లాలోని 128 సెంటర్‌లలో రెగ్యులర్ 25607 మంది విద్యార్థులకు గాను 25482 (99.5 శాతం) మంది, ప్రైవేట్ విద్యార్థులు 167 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను పరిశీలించడానికి 22 సిట్టింగ్ స్క్వాడ్‌లను, 6 ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. సార్వత్రిక విద్యాపీఠం పదవ తరగతి పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 27 సెంటర్‌లలో జరగగా మొదటి రోజు జరిగిన హిందీ పరీక్షకు 4 సెంటర్లలో నలుగురిలో ఇద్దరు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు నరసరావుపేట పట్టణ సమీపంలోని శంకర భారతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. జిల్లా పరిశీలకులు ఎన్..గీత నరసరావుపేట పట్టణంలోని 6 పరీక్ష కేంద్రాలను సందర్శించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ నరసరావుపేట పట్టణంలోని 8 పరీక్ష కేంద్రాలను సందర్శించారు. 6 ఫ్లయింగ్ స్క్వాడ్ వారు మొత్తం 72 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డిఇఒ తెలిపారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందనకు 74 ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్.పి కంచి శ్రీనివాసరావు పాల్గొని అర్జీలు స్వీకరించారు. కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 74 ఫిర్యాదులు అందాయని తెలిపారు.

డ్వాక్రా లోను సొమ్ము కాజేశారు

నరసరావుపేట ఇస్లాంపేటకు చెందిన అవనిగడ్డ శిరీష, ఆమె తల్లి డ్వాక్రా సంఘంలో సభ్యులుగా ఉన్నామని గ్రూపు లోని లీడర్లు రామలక్ష్మి త్రివేణి డ్వాక్రా గ్రూపు లోను రూ. 20 లక్షలు తీసుకునేందుకు సభ్యులు అందరి చేత సంతకాలు చేయించుకుని బ్యాంక్ నుండి నగదు డ్రా చేసి సబ్యులకు ఇవ్వకుండా సొంత అవసరాలకు వినియోగించుకున్నారని ఇదేమని ప్రశ్నిస్తే దుర్భషలాడారని వారికి బ్యాంక్ మేనేజర్ రమేష్ సహాయ సహకారాలు అందిస్తున్నారని దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని ఎస్.పి కి ఫిర్యాదు చేశారు.

వడ్డీ డబ్బు కోసం ఇల్లు ఆక్రమిస్తున్నారు

సత్తెనపల్లి పట్టణానికి చెందిన వడ్డీ వ్యాపారి షేక్ బాజీవలి వద్ద 3 ఏళ్ల క్రితం ఇళ్ళు తనఖా పెట్టి రూ 4 లక్షల అప్పుగా తీసుకుని ప్రతి నెల వడ్డీ చెల్లిస్తున్నామని అయితే ఇళ్ళు కాజేయాలని దురుద్దేశ్యంతో బాజీవలి భార్య రోజా ఇంటి వద్దకు వచ్చి ఇల్లు ఖాళీ చేయాలని బెదిరిస్తుందని డబ్బు మొత్తం చెల్లిస్తామని చెబుతున్నా డబ్బు వద్దు ఇళ్ళు కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని సత్తెనపల్లి పట్టణం నాగన్నకుంట కు చెందిన రంగిశెట్టి మల్లేశ్వరి ఎస్.పి కి ఫిర్యాదు చేశారు.

సర్వేలను వేగవంతం చేయండి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వేలను నిర్దేశించిన సమయానికి సక్రమంగా పూర్తి చేసేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్లు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రజలు, దాతలు, ప్రభుత్వం, భాగస్వామ్యం (పీ4) సర్వే బుధవారం నాటికి పూర్తి చేసేలా సచివాలయ ఉద్యోగులతో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వేను వేగవంతం చేసి మార్చి 19 తేది నాటికి పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సిటిజన్ ఈకేవైసీ, హౌస్ ఇమేజ్ జీయో కోఆర్డినేట్ క్యాప్చర్, మిస్సింగ్ సిటిజన్, మిస్సింగ్ ఎంప్లాయిస్ సర్వేను నిర్దేశించిన సమయానికి నూరు శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన అర్బన్, గ్రామీణ్ లే అవుట్‌లలో ఇళ్ళ నిర్మాణాలను నిర్దేశించిన లక్ష్యాల మేరకు వేగవంతం చేసేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలన్నారు. పీఎంఏవైలో నూతన గహాల నిర్మాణం మంజూరుకు డిమాండ్ సర్వేలో గుర్తించిన లబ్ధిదారులకు సంబంధించి అవసరమైన ధవపత్రాలు మార్చి 31 నాటికి హౌసింగ్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయించాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనిదినాలు పెంపుదల చేసేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో మంజూరు చేసిన పశువుల పాకల నిర్మాణాలను మార్చి 31 నాటికి నూరు శాతం పూర్తి చేసి బిల్లులు అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంట కుంటలు, సోప్ పిట్స్ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు సమావేశంలో జెడ్పీ సిఇఒ వి.జ్యోతిబసు, హౌసింగ్ పీడీ ప్రసాద్, డీపీఓ సాయి కుమార్, డ్వామా పీడీ శంకర్, సీపీఓ శేషశ్రీ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం, ఈమని
టెండరు నోటీసు

ఆర్ఓసి నెం. 56/2025 **తేది:- 17-03-2025**

గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం ఈమని గ్రామ పంచాయితీ కి ఈ దిగువ తెలిపిన షెడ్యుల్ లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయములో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారి చే గాని ది 24-03-2025 వ తేది మధ్యహ్నం గం ఎం 3.00 ల వరకు స్వీకరించబడి అదే రోజు మధ్యహ్నం గం ఎం3.30 ని ఎంలకు హాజరైన టెండరు దారుల సమక్షం లో తెరవబడును. టెండర్లు దాఖాలు చేయువారు షెడ్యుల్ లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదు ను జత పరచి టెండరు దాఖాలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరముల కు కార్యాలయం పనివేళల యందు సంప్రదించ వచ్చును.

షెడ్యూలు

వ. నెం.	సరఫరా వివరములు	టెండరు ధరావత్తు ఒక్కోపోస్టుకు సొమ్ము ఒక్కొక్క పోస్టుకు
1.	2025-26 సం॥ నకు గ్రామపంచాయితీ అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	500-00
2.	2025-26 సం॥ నకు గ్రామపంచాయితీ అవసరమగు ట్యూబ్ వెల్ సామానులు సరఫరా చేయుట	500-00
3.	2025-26 సం॥ నకు గ్రామపంచాయితీ అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	500-00
4.	2025-26 సం॥ నకు టెండరు పద్ధతి పై స్వీపర్ పోస్టులు (16) మనుషులు సర్వీసు కొరకు (1-04-2025 నుండి 31-03-2026 వరకు)	100-00
5.	2025-26 సం॥ నకు టెండరు పద్ధతి పై ఎలెక్ట్రిషియన్ పోస్టు 1 మనుషులు సర్వీసు కొరకు (1-04-2025 నుండి 31-03-2026 వరకు)	100-00
6	2025-26 సం॥ నకు టెండరు పద్ధతి పై లైబ్రరియన్ పోస్టు (1) మనుషులు సర్వీసు కొరకు (1-04- 2025 నుండి 31-03-2026 వరకు)	100-00
7.	2025-26 సం॥ నకు టెండరు పద్ధతి పై ట్యూబ్ వెల్ మెకానిక్ పోస్టు (1) మనుషులు సర్వీసు కొరకు (1-04-2025 నుండి 31-03-2026 వరకు)	100-00
8	2025-26 సం॥ నకు టెండరు పద్ధతి పై కంప్యూటర్ ఆపరేటర్ పోస్టు (1) మనుషులు సర్వీసు కొరకు (1-04-2025 నుండి 31-03-2026 వరకు)	100-00
9.	2025-26 సం॥ నకు టెండరు పద్ధతి పై ట్రాక్టర్ డ్రైవర్ పోస్టు (1) మనుషులు సర్వీసు కొరకు (1-04-2025 నుండి 31-03-2026 వరకు)	100-00

నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.

స్థలము :ఈమని

తేది : 17.03.2025

శ్రీ ఎ. రామ కుమార్,
పంచాయితీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ, ఈమని.

గ్రామ పంచాయితీ కార్యాలయం, మల్లెపాడు
టెండరు నోటీసు

ఆర్ఓసి నెం. 03/2025 **తేది:- 18-03-2025**

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, మల్లెపాడు గ్రామపంచాయితీ కార్యాలయం మల్లెపాడులో ఈ క్రింద తెలుపబడిన పనులను ది:- 01-04-2025 నుండి 31-03-2026 వరకు చేయుటకు సీల్డు టెండర్లు పిలువబడుచున్నవి. సదరు టెండర్లు ది: 25-03-2025 మధ్యాహ్నం గం.2:00 ల వరకు ఈ క్రింది సంతకందారునిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదే రోజు సాయంత్రం గం:3:00లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరువబడును.సకాలంలో రాని టెండర్లు దరఖాస్తు లేని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు ఈ కార్యాలయం పని వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1.	2025-26 సంవత్సరమునకు ఈ గ్రామ పంచాయితీకి అవసరమైన PH సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	500-00
2.	2025-26 సంవత్సరమునకు ఈ గ్రామపంచాయితీకి అవసరమైన చేతి పంపు సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	500-00
3.	2025-26 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమైన స్టేషనరీ సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ).	500-00
4.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2025 నుండి 31-03-2026 వరకు స్వీపరుగా పనిచేయుట	100-00

సం॥ జి.రవితేజ
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, మల్లెపాడు

గ్రామ పంచాయితీ కార్యాలయం, నేలపాడు
టెండరు నోటీసు

ఆర్ఓసి నెం. 03/2025 **తేది:- 18-03-2025**

గుంటూరు జిల్లా, తెనాలి మండలం , నేలపాడు గ్రామపంచాయితీ కార్యాలయం నేలపాడులో ఈ క్రింద తెలుపబడిన పనులను ది:- 01-04-2025 నుండి 31-03-2026 వరకు చేయుటకు సీల్డు టెండర్లు పిలువబడుచున్నవి. సదరు టెండర్లు ది:- 25-03-2025 మధ్యాహ్నం గం.2:00 ల వరకు ఈ క్రింది సంతకందారునిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వికరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదే రోజు సాయంత్రం గం:3:00 లకు హాజరైన టెండరు దారులసమక్షంలో తెరువబడును.సకాలంలో రాని టెండర్లు దరఖాస్తు లేని టెండర్లు స్వికరించబడవు.ఇతర వివరములు ఈ కార్యాలయం పని వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1.	2025-26 సంవత్సరమునకు ఈ గ్రామ పంచాయితీకి అవసరమైన PH సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	500-00
2.	2025-26 సంవత్సరమునకు ఈ గ్రామపంచాయితీకి అవసరమైన చేతి పంపు సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	500-00
3.	2025-26 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమైన స్టేషనరీ సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ).	500-00
4.	2025-26 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమైన PWS సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ).	500-00
5.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2025 నుండి 31-03-2026 వరకు స్వీపరుగా పనిచేయుట	100-00
6.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2025 నుండి 31-03-2026 వరకు ఎలక్ట్రీషియన్ గా పనిచేయుట.	100-00
7.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2025 నుండి 31-03-2026 వరకు పంపు ఆపరేటర్ గా పనిచేయుట.	100-00
8.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2025 నుండి 31-03-2026 వరకు D.E.O గా పనిచేయుట.	100-00

సం॥ జి.రవితేజ
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, నేలపాడు

మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టువారి సముఖమునకు
ఓ.యస్. నెం. 868/2024

బిట్వీన్ :
నెలకుదుటి అనూరాధ ..... వాది
వర్సెస్
1.శ్రీమతి నూర్జహాన్ బేగం, W/o అబ్దుల్ సలాం..**D1**
2.రజియా సుల్తానా, W/o రహీమ్ ..**D3**
3.అబ్దుల్ రజాక్ S/o మహ్మద్ యాకుబ్‌ఖాన్..**D4**
4.అబ్దుల్ రిజ్వాన్ S/o మహ్మద్ యాకుబ్‌ఖాన్..**D5**
5.అబ్దుల్ ఇర్ఫాన్ S/o మహ్మద్ యాకుబ్‌ఖాన్..**D6**
6.అబ్దుల్ రెహమాన్ S/o మహ్మద్ యాకుబ్‌ఖాన్..**D7**
R/o Door No. 18-19-89, బారా ఇమామ్ పంజా, పొన్నూరురోడ్డు, గుంటూరుసిటీ,గుంటూరు- 522003
..... D1 & D3 to D7 ప్రతివాదులు

ఈ దావాలో వాది, ప్రతివాదులపై దావా ఫిర్యాదులో ఆస్తిని గురించి పర్మినెంట్ యింజంక్షన్ ఉత్తర్వులు కోరుతూ దావా దాఖలు చేయగా పైన తెలిపిన ప్రతివాదులు D1 & D3 to D7 లకు నోటీసు నిమిత్తం ది. 28-4-2025వ తేదీన వాయిదా అయివున్నది. కనుక మీకు గల ఆక్షేపణలను సదరు తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల అభ్యంతరాలను తెలుపవలెను.

వాయిదాతేది: 28-4-2025

ఇట్లు
కఠెవరపు నాగేశ్వరరావు,
న్యాయవాది, గుంటూరు.
సెల్ : 98855 03606

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఈ.పి. నెం. 53/2024 ఇన్
ఓ.యస్. నెం. 435/2023

బిట్వీన్ :
Swarna Saraswathi ..... డిహెచ్ఆర్
ఎదిరి
Tadikonda Koteswara Rao .... జె.డి.ఆర్.

To,
Tadikonda Koteswara Rao, S;/o Nageswara Rao, H.No. 3-5, Chakrayapalem Village, Kollipara Mandal, Guntur District.

పై నెంబరు ఈ.పి.లో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను Order 21 Rule 66 నోటీసులు పంపించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 3-4-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు ఈ.పి. మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 3-4-2025

జి.రాంబాబు,
డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్,
తెనాలి.
సెల్ : 9490224350

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: GUNTUR
DISPUTE. No.121 /2019

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Kothapeta Branch Guntur, Rep. By it's Assistant Division Manager,
...Disputant
AND
Kunchipudi Rajendra Prasad **& Others**
...Opponents

Notice to Opponents 1
1.Kunchipudi Rajendra Prasad, S/o. Koteswara Rao, Aged about 35 Years, R/O. D.No: 6- 110, S.C. Colony, Sekuru, Chebrolu (1), Guntur (D.T.). Was Attender, Addi Jr.civil judge court, Ponnuru Guntur Dist
(Opponent-1)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 25-03-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Collectorate Compound, Guntur on **25-03-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 25-03-2025

KASU VENKATA REDDY.,
Advocate
GUNTUR

కృష్ణానదిలో గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి - తాడేపల్లి

కనకదుర్గ వారిది 28 పిల్లర్ వద్ద కృష్ణా నదిలో గుర్తుతెలియని పురుషుని మృతదేహాన్ని సోమవారం తాడేపల్లి పోలీసులు కనుగొన్నారు. మృతుడి వయసు సుమారు 30 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు ఉంటుందని భావిస్తున్నారు. మృతదేహాన్ని నదిలో నుండి వెలికి తీసి పోస్టుమార్టం కోసం మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. తాడేపల్లి సిఐ బి కళ్యాణ్ రాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు.ఈ సంఘటన సత్తెనపల్లి పట్టణంలోని అచ్చెంపేట రైలు గేటు సమీపంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సోమవారం ట్రాక్ ప్రక్కన మృతదేహం పడి వుండటాన్ని గమనించిన గ్యాంగ్ మెన్ స్టేషన్ మాస్టర్‌కు సమాచారం ఇచ్చారు. సమాచారం మేరకు నడికూడి జిఆర్పీ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రైల్వే ఎస్ఐ నాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. వివరాలకు 7993507979 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) :తెనాలి
ఐ ఏ నెం 1099/2024
ఒ యస్ నెం 447/2024

బిట్వీన్
కేశనశెట్టి ఉరఫ్ కేశంశెట్టి సామ్రాజ్యం .... వాది
మరియు
కేశనశెట్టి ఉరఫ్ కేశంశెట్టి పద్మజ వగైరాలు-
...... ప్రతివాది

టూ
కేశనశెట్టి ఉరఫ్ కేశంశెట్టి వెంకటేష్
తండ్రి శ్రీనివాసరావు (లేట్)తెనాలి పోస్ట్ మరియు మండలం తెనాలి పట్టణం గుంటూరు జిల్లా

పై నెంబర్ గల ఓ ఎస్ నెంబర్ 447/2024 దావాలో మీ మీద మీ తల్లిగారు మీ అన్నయ్య గారిపై బాగ పంపిణీ కొరకు గౌరవనీయులైన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో దావా దాఖలు చేసి యున్నారు. ఈ దావాలో మీరు 3వ ప్రతివాదిగా ఉండి యున్నారు. ఈ దావాలో మీకు ఎన్ని పర్యాయములుశ్రీకోర్టు వారు నోటీసులు పంపియున్నను సదరునోటీసులు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున పై తెలిపిన శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా పై విషయాల గురించి మీకు తెలియజేయమని ఆర్డర్ వేసి యున్నందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ పరచడమైనది. పైన తెలిపిన దావాలో మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు24/03/2025 వాయిదా వేసి ఉన్నారు. వాయిదా రోజున ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై మీయొక్క ఆక్షేపణలుతెలుపకోవలెను. లేని యెడల మీ పరోక్షంన తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ 24/03/2025

కుర్రా శ్రీనివాసరావు
మన్నవ కిరణ్
అడ్వకేట్స్, తెనాలి.

మహారాజశ్రీ 1వ అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 110/2024

Between:
Manepalli Jaya Prabhu, S/o. Krishna Rao, Hindu, aged 53 years, Business, D.No. 78-2-8, Syamala Nagar, Rajahmundry, E.G.Dt.,
...Plaintiff
AND
Boyapati Ravi Kumar, S/o. Bhaskara Rao, Hindu, aged 35 years, Business,D.No. 4-51/A, Narakoduru - 522212, Guntur District.
...Defendant

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 25-3-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **ఎ.ఏడుకొండలు**
17-3-2025 అడ్వకేట్, రాజమండ్రి

GURAZALA NAGAR PANCHAYAT
E - Procurement Notice

Short Tender Notice No.15th FC/GZL/2023-24/JA, Dt.17-03-2025

1.	General Funds & 15th FC Grant No. of Works/Value	18 No / Rs. 48.52 lakhs
2.	Bid Document Download Starting Date & Time	18-03-2025 at 11:00 A.M
3.	Bid Document Download End Date & Time	01-04-2025 at 03:00 P.M
4.	Bid Submission Closing Date & Time	01-04-2025 at 04:00 P.M
5.	Commercial Bid Opening Date & Time	01-04-2025 at 04:01 P.M

E-Tender Website: http//tender.apeprocurement.gov.in/
E-Mail ID for clarifications / Communication **npgurazala@gmail.com**

Sd/-Y.V.L.Sivannarayana Rao, Commissioner,
Gurazala Nagar Panchayat: GURAZALA

తెనాలి పురపాలక సంఘము
బహిరంగ వేలం ప్రకటన (రెండవ పర్యాయము)

ఆర్.ఓ.సి. నెం. 87/2022/ఎ1 **తేది:11-03-2025.**

2025-2026 సంవత్సరమునకు అనగా ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు తెనాలి పురపాలక సంఘమునకు చెందిన ఈ దిగువ తెలిపిన మార్కెట్లలో రుసుము వసూలు చేసుకొను హక్కుకై ది. 25 -03-2025 మంగళ వారం ఉదయం గం.11:00 లకు మున్సిపల్ కార్యాలయములో కమీషనరు గారిచేగాని లేక వారి అనుమతి పొందిన అధికారిచేగాని బహిరంగ వేలము జరుపబడును. అవసరమైన యెడల తదుపరి దినములయందు కూడా వేలం జరుపబడును.

వ.నెం.	గుత్త వివరములు	ముందుగా చెల్లించవలసిన ధరావత్తు (రూ.)	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ మొత్తము (రూ.)
1	కూరగాయల మార్కెట్టు	1,00,000/-	10,00,000/-
2.	పండ్ల మార్కెట్టు	10,000/-	2,00,000/-
3.	చేపలు, కోళ్ళు, మాంసము మార్కెట్టు మరియు జంతు వధశాల	10,000/-	2,00,000/-
4	షాపు రూములు (గుత్త కాలపు పరిమితి 3 సంవత్సరముల కాలమునకు)	10,000/-	1,00,000/-
5.	సత్యన్నారాయణ మున్సిపల్ లేక్ పార్క్		
	1. ఫుడ్ కోర్టు	10,000/-	1,00,000/-
	2. వెహికల్ పార్కింగ్	10,000/-	1,00,000/-
	3. క్యాంటిన్ పై అంతస్థు	10,000/-	1,00,000/-

ఇతర వివరములు కార్యాలయ పనివేళలలో రెవిన్యూ విభాగము నందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం॥ కమీషనరు,
తెనాలి పురపాలక సంఘము.

పిడుగురాళ్లలో రేపు జాబ్‌మేళా

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రెనింగ్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పిడుగురాళ్లలో బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ పల్నాడు జిల్లా అధికారి తమ్మాజీరావు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే జాబ్‌మేళాకు అపోలో ఫార్మసీ లిమిటెడ్, వరుణ్ మోటర్స్, ఇన్నోవ సోర్స్ సర్వీసెస్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎస్బీఐ పేమెంట్స్, ముత్తూట్ ఫిన్‌కార్ప్, రుద్ర కార్పొరేటివ్ సర్వీసెస్ తదితర కంపెనీలు ప్రతినిధులు హాజరై ఎంపికలు చేపడతారని పేర్కొన్నారు. ఎంపికైన వారికి విద్యార్హతను ఆధారంగా రూ.11500 నుండి రూ.35 వేల వరకు జీతం ఉంటుందని తెలిపారు. టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఫార్మసీ, పీజీ ఉత్తీర్ణత సాధించిన 18-40 ఏళ్లవారు తమ బయోడేటా, విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు జిరాక్సులు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావొచ్చని వివరించారు. ఇతర వివరాల కోసం పి.శ్రీకాంత్ : 9492158153, నసిరా నాయక్ : 9010585360 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందిన ఫిర్యాదులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నట్లు తహశీల్దార్ కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎనిమిది ఫిర్యాదులు అందాయి. అడంగల్ సవరణ కోసం రెండు, పట్టాదారు పాస్ పుస్తకాల సమస్యపై రెండు, ఇంటి స్థలం, భూ ఆక్రమణపై ఒక్కొక్కటి చొప్పున బాధితులు ఫిర్యాదులు ఇచ్చారు. వీటిని పరిష్కార కోసం సంబంధిత శాఖలకు పంపినట్లు తహశీల్దార్ తెలిపారు.

కమ్యూనిటీ హాలు స్థలం కబ్జా

ప్రజాశక్తి-ముప్పాళ్ల : మండలంలోని చాగంటివారిపాలెంలో ప్రభుత్వం రజక కాలనీ అవసరాలకు కేటాయించిన కమ్యూనిటీ హాలుకు చెందిన స్థలాన్ని గ్రామానికి చెందిన నీలం రామలింగయ్య, నీలం వెంకటరత్నం కబ్జా చేసి కమ్యూనిటీ హాలు స్థలం సర్వే నంబర్‌కు బదులు మరొక సర్వే నంబరుతో తప్పుడు దస్తావేజులు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని కాలనీకి చెందిన తొరటి అమరలింగేశ్వరరావు, రజక కాలనీవాసులు గ్రీవెన్స్‌లో తహశీల్దార్ భవానీ శంకర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టాలని, స్థలాన్ని విడిపించడంతోపాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు రోజుల్లో విచారణ చేపడతామని తహశీల్దార్ చెప్పారని, కబ్జాపై చర్యలు తీసుకోకుంటే తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేయడంతోపాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తొరటి అమరలింగేశ్వరరావు తెలిపారు.

బాల్య వివాహాలను అరికడదాం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : బాల్య వివాహాల నిర్మూలనపై న్యూ ఎడ్యుకేషనల్ అండ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ సొసైటీ (నీడ్స్) ఎన్జీవో ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను డిఆర్ఒ ఇ.మురళి సోమవారం ఆవిష్కరించారు. నీడ్స్ డైరెక్టర్ కె.ప్రేమానందం మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడం, పిల్లల అక్రమ రవాణా, పిల్లల్ని పనులకు పంపించటం వంటి కార్యక్రమాలను నిర్మూలన కోసం తమ సొసైటీ పని చేస్తోందన్నారు. రవికుమార్, ప్రేమ్‌కుమార్, భాను, బాజీ బాబు, సాగర్‌బాబు పాల్గొన్నారు.

పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శంకర భారతీపురం హైస్కూల్‌లో పరీక్ష కేంద్రాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సందర్శించారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలో 10 కేంద్రాలు, మండల పరిధిలోని బ్రహ్మణపల్లిలో ఇక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎంఇఒ శ్రీనివాసరావు తెలిపారు. ఆయా కేంద్రాల్లో 2,125 మంది పరీక్షలకు హాజరవ్వాల్సి ఉండగా తొలిరోజు 2,090 మంది హాజరయ్యారని, 26 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. ప్రైవేటుగా 105 మందికిగాను 101 మంది హాజరైనట్లు చెప్పారు. మాచవరం మండలంలో 2 పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మండల కేంద్రమైన మాచవరం జెడ్‌పి పాఠశాలలో పరీక్ష కేంద్రంలో 244 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా 234 మంది హాజరయ్యారు. 10 మంది హాజరు కాలేదు. జికె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో 231 మందికిగాను 230 మంది హాజరయ్యారు. గురజాల మండల పరిధిలో 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. గురజాలలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడరన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శివాని విద్యానికేతన, గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఇఒ సాంబశివరావు తెలిపారు. మొత్తం 721 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 714 మంది హాజరైయ్యారని, ఏడుగురు రాయలేదని తెలిపారు.

ప్రజాశక్తి - మాచర్ల

తొలిరోజు పరీక్షకు గంట ముందుగానే విద్యార్థులు తమ తల్లిదండ్రులను వెంటతీసుకొని పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. భయపడుతున్న పిల్లలను తల్లిదండ్రులు ధైర్యాన్ని ఇస్తూ పరీక్షలు బాగారాయాలని ప్రోత్సహించారు. మాచర్ల పట్టణ, మండల పరిధిలో 1675 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 1667 మంది హాజరవగా 12 మంది గైర్హజరయ్యారు. పరీక్షల నిర్వహణకు ఎనిమిది కేంద్రాలను ఏర్పాటు చేయగా వీటిల్లో మాచర్ల పట్టణంలో ఆరు, విజయపురిసౌత్ రెండు ఏర్పాటు చేశారు. వెల్దుర్తి మండలంలో రెండు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాశారు. అన్ని పరీక్షా కేంద్రాలలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సౌకర్యాలు కల్పించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో మెడికల్ క్యాంపు పెట్టారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి - క్రోసూరు

పరీక్షలకు మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు చెందిన 906 మంది హాజరవ్వాల్సి ఉండగా 902 మంది హాజరైనట్లు ఎంఇఒ-1, 2 ఏకుల ప్రసాద్‌రావు, గణేష్ తెలిపారు. 4 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు. క్రోసూరు జెడ్‌పి పాఠశాల, జై భారత్ స్కూల్, మోడల్ స్కూల్, దొడ్లేరు జెడ్‌పి పాఠశాల, ఊటుకూరు జెడ్‌పి పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క పరీక్షకేంద్రంలో ఒక డిపార్ట్మెంట్ అధికారి పరీక్షల నిర్వహణలో తమ విధులు నిర్వహిస్తారని తెలిపారు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండల కేంద్రమైన ముప్పాళ్లలోని జెడ్‌పి పాఠశాలలో పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పరీక్షకు 229 మంది హాజరు కావాల్సి ఉండగా ఐదుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ రమేష్ తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద ఎస్ఐ వి.సోమేశ్వరరావు పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు జెడ్‌పి పాఠశాల, ఎ.ముప్పాళ్ల జెడ్‌పి పాఠశాలలోని పరీక్షా కేంద్రాల్లో పదోతరగతి పరీక్షలు జరిగాయి. ఈపూరు పరీక్ష కేంద్రంలో 251 మంది విద్యార్థులకు గాను 246 మంది హాజరవ్వగా, ఐదుగురు గైర్హాజరయ్యారు. ఎ.ముప్పాళ్ల పరీక్షా కేంద్రంలో 231 మంది విద్యార్థులకు గాను 229 మంది హాజరవ్వగా ఇద్దరు గైర్హాజరైనట్లు ఎంఇఒ రామతులసి తెలిపారు. రెండు పరీక్షా కేంద్రాలను బొల్లాపల్లి ఎంఇఒ కె.పార్వతి తనిఖీ చేశారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణం, మండల పరిధిలో 2165 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 2148 మంది హాజరయ్యారు. 17 మంది గైరాజరైనట్లు డిప్యూటీ డిఇఒ వి.యేసు బాబు తెలిపారు. పట్టణంలోని జెడ్‌పి గర్ల్స్ హైస్కూల్, ప్రగతి టాలెంట్ హైస్కూల్, హోలీ ఫ్యామిలీ హైస్కూల్, జెడ్‌పి సుగాలి కాలనీ హైస్కూల్, రాఘవేంద్ర బాలకుటీర్ హైస్కూల్, స్ఫూర్తి హైస్కూల్, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ - రామకృష్ణాపురం, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ హైస్కూల్ రామకృష్ణాపురం, ఫణిదం జెడ్‌పి పాఠశాల, కొమెరపూడి జెడ్‌పి పాఠశాల, నందిగామ జెడ్‌పి పాఠశాల, భృగబండ పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా ప్రైవేటుగా పరీక్షలు రాయాల్సిన వారు 17 మందికిగాను ఒక్కరు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. అవాంఛనీయ ఘటనలు జరకకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉచిత గ్యాస్ డబ్బులు ఖాతాలో పడట్లేదు

చిలకలూరిపేట 12వ వార్డులో స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

- కరెంటు బిల్లులు, ఇంటి పన్నులు చెల్లించలేకపోతున్నాం..
- తాగునీటికీ అవస్థలు తప్పడం లేదు
- సిపిఎం ప్రజాచైతన్య యాత్ర బృందం ఎదుట జనం ఆవేదన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రతినెలా రూ.100 చొప్పున నీటి పన్ను చెల్లిస్తున్నా తమకు కనీసం తాగునీరైనా సరఫరా కావడం లేదని పట్టణంలోని 12వ వార్డు తూర్పు మాలపల్లెలోని కొత్త కాలనీ వాసులు ఆవేదనకు గురయ్యారు. సిపిఎం చేపట్టిన ప్రజాచైతన్య యాత్రలో భాగంగా నాయకులు ఆ ప్రాంతంలో సోమవారం పర్యటించగా స్థానికులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. తమ ప్రాంతంలో 7 వేలకుపైగా ఇళ్లున్నాయని, వారానికో పది రోజులకు ట్రాక్టర్ ద్వారా నీరు సరఫరా చేయడం లేదని చెప్పారు. బోర్ల ద్వారా నీటి అవసరాలు తీర్చుకుందామనుకున్నా తమ ప్రాంతంలో మూడు బోర్లే ఉన్నాయని, అవి కూడా సరిగా పని చేయడం లేదని వివరించారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రూ.వెయ్యి పెట్టి డ్రమ్ము కొని ట్రాక్టర్ ద్వారా వచ్చే నీటిని నిల్వ చేసుకుంటున్నామని,దీ ప్రాంతం మొత్తానికి సరిపడా నీరు రావడం లేదని తెలిపారు. తాగునీరు కావాలంటే 20 లీటర్ల క్యాన్‌ను రూ.10కి కొంటున్నామని చెప్పారు. రోజువారీ కులి పనుల మీద ఆధారపడి బతికే తాము ఇంత ఖర్చు భరించలేకపోతున్నామన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అని చెప్పినా ఆ డబ్బులు తమ ఖాతాల్లో పడడం లేదన్నారు. విద్యుత్ బిల్లులు విపరీతంగా వస్తున్నాయని ఎక్కువ మంది చెప్పగా మరికొందరు తాము వితంతు పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నా మంజూరవ్వలేదని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, నాయకులు ఎస్.బాబు, ఎస్.కృపారావు, టి.ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

మాచర్లలో సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని 10,11 వార్డులోని శాంతినగర్లో సిపిఎం బృందం పర్యటించింది. బోర్లు ఎండిపోయి తాగునీటి కోసం రెండు నెలలుగా ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలిపారు. డ్రైయినేజీ ఇబ్బందులూ ఉన్నాయన్నారు. ఇంటి పన్నులు విపరీతంగా వస్తున్నాయని, గ్యాస్ సబ్సిడీ డబ్బులు ఎకౌంట్లో పడలేదని, విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని తదితర సమస్యలను వివరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులునాయక్, మాచర్ల కార్యదర్శి బండ్ల మహేష్, నాయకులు వై.సురేష్, ఎం.శోభన్ కుమార్, కె.వెంకటరత్నం, వెంకట్రావు పాల్గొన్నారు.

దళితుల లంక భూముల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

కుంచనపల్లి ప్రజాచైతన్య యాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ డిమాండ్

కుంచనపల్లిలో కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న వై నేతాజీ తదితరులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఏళ్ల తరబడి పరిష్కారం కాకుండా ఉన్న కుంచనపల్లి దళిత లంక పొలాల సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో సోమవారం ఉదయం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి, స్థానికంగా ఆయా వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న అనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రధానంగా కౌలు రైతులు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నామని, ప్రభుత్వం వైపు నుండి కౌలు రైతులకు ఎటువంటి సహాయం అందడం లేదని పలువురు కౌలు రైతులు సిపిఎం నాయకులతో వాపోయారు. దళిత వాడకు సంబంధించి గత 60 సంవత్సరాలకు పైబడి కృష్ణానది నడిబొడ్డున దళితులకు ఇచ్చిన 30 ఎకరాల లంక పొలాల సమస్య తీవ్రంగా ఉందని, సాగు చేసుకునేందుకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని లంక పొలాల రైతులు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుత తరుణంలో కౌలు రేట్లు అధికంగా ఉండి వ్యవసాయం గిట్టుబాటు కావటం లేదని, లంక పొలాలు సాగు చేసుకునేందుకు లంకను సర్వే చేయించి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని కోరారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందున పరిసరాలలో వాడిన వ్యర్థపు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని, డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సిపిఎం కుంచనపల్లి గ్రామ శాఖ కార్యదర్శి అమ్మిశెట్టి రంగారావు, సిపిఎం నాయకులు నాగ పోగు విజయరాజు, అమ్మిశెట్టి రామారావు, కంచర్ల సాంబశివరావు, కొండపల్లి యశోద, సింగంశెట్టి రవి కిషోర్, అమ్మిశెట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు పోరంబోకులో దశాబ్దాలుగా ఉంటున్నాం..

ఇళ్లస్థలాలు, పట్టాలు మంజూరు చేయాలి - సిపిఎం ప్రజాచైతన్య యాత్రకు ఎస్‌టి కాలనీ వాసుల వినతి

ప్రజాశక్తి-పెదనందిపాడు

కాకుమాను మండలం కొండపాటూరు, కాకుమాను గ్రామాలలో సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలను చేపట్టారు. కొండపాటూరు ఎస్టీ కాలనీలో సుదీర్ఘకాలంగా సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కొండపాటూరు గ్రామంలోని ఎస్టీ కాలనీలో సుమారు 200 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, 50 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు లేవని, చెరువు పోరంబోకులో 40 కుటుంబాలు దీర్ఘకాలంగా ఇళ్లు వేసుకుని నివాసం ఉంటున్నారని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, పట్టాలు మంజూరు చేయాలని కోరారు. కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం సేకరించి, హాలు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగా వివాహం జరిగిన కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వృద్ధాప్య, వితంతు పెన్షన్లు కూడా మంజూరు చేయాలని కోరారు. కొండపాటూరు ఎస్సీ కాలనీలో స్మశాన స్థలం గ్రామానికి దూరంగా ఉందని, స్మశాన వాటికకు వెళ్లే దారి అధ్వానంగా ఉందని తెలిపారు. వర్షం వస్తే మోకాళ్ల లోతు నీళ్లల్లో శవాలు ఖననం చేయాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. స్మశాన స్థలం కూడా కేవలం 75 సెంట్లు మాత్రమే ఉన్నదని, పక్కనే ఒక ఎకరం పొలం కొని, ఎస్సీ స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు. స్మశానానికి మెరక తోలాలని, నీడకు షెడ్లు నిర్మాణం చేపట్టాలని, బోరు వేసి నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఆక్రమణలకు గురికాకుండా చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలన్నారు. కొండపాటూరులో ముస్లిం స్మశాన స్థలం ఇరుకుగా ఉందని, ఊరి మధ్యలో ఉండటంవల్ల చుట్టుపక్కల వారికి ఇబ్బందిగా ఉంటుంటున్నట్లు తెలిపారు. ఊరి అవతల ఒక ఎకరం స్థలం ముస్లిం స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు. కాకుమాను మండల ఆరోగ్య కేంద్రం ఎదురు నివాసం ఉంటున్న ఎస్టీలకు ఇంతవరకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇళ్ల స్థలాలు లేక కాల్వ ఒడ్డున నివాసం ఉంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ప్రజా చైతన్య యాత్రలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళనలు, పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, కొత్త వెంకటశివరావు, జంపని రామారావు, దేవరకొండ శ్రీనివాసరావు, నల్లమోతు రాజేంద్ర పాల్గొన్నారు.

కొండపాటూరు ఎస్టీ కాలనీ ప్రజలతో మాట్లాడుతున్న పాశం రామారావు తదితరులు

15 ఏళ్లుగా కౌలురైతులకు గుర్తింపు కార్డులు మంజూరు కాలేదు

ప్రజాశక్తి - మేడికొండూరు

ప్రజా సమస్యలపై ప్రచార యాత్రలో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం పాలడుగు గ్రామంలో ఎస్టీ కాలనీ సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రధానమైన సమస్యలను కాలనీవాసులను సిపిఎం నాయకులు బొట్ల రామకృష్ణ అడిగి తెలుసుకున్నారు. గత 15 సంవత్సరాల నుండి కౌలు గుర్తింపు కార్డులు మంజూరు కాలేదు అని, అందువలన ఆర్థికంగా ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారాల అందలేదని తెలిపారు. ప్రభుత్వం చేసే నూతన చట్టంలో భూ యజమాని ప్రమేయం లేకుండా గుర్తింపు కార్డులు సాగు చేసే వారికి ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వచ్చే వ్యవసాయ పెట్టుబడిని కౌదారులకే అందజేయాలని, ప్రభుత్వం ద్వారా పంట రుణాలు మంజూరు అయ్యేవిధంగా యాత్ర బృందానికి తెలిపారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని నాయకులు పాలడుగు సచివాలయ కార్యదర్శి అందుబాటులో లేనందున సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కే గోపికి అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుంటుపల్లి శివరామకృష్ణయ్య, కౌలురైతు సంఘం సంఘ నాయకులు పల్లపువెంకటేశ్వర్లు, రావూరి మంచు కృష్ణ, రావూరి సుబ్రహ్మణ్యం చల్లా వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సచివాలయం సిబ్బందికి వినతి పత్రం ఇస్తున్న బొట్ల రామకృష్ణ తదితరులు

మిర్చి తొడేల గోడౌన్లను పరిశీలించిన కమిషనర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో మిర్చి తొడెమెలు తీసే గోడౌన్‌ల వ్యర్థాల వలన ప్రజలు మిర్చికోరుతో ఇబ్బందులు పడుతున్నారని పలు ఫిర్యాదులు అందుతున్నాయని, నిర్వాహకులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి చుట్టగుంట సెంటర్ నుండి మిర్చి యార్డ్ వరకు పర్యటించి, మిర్చి తొడెమెల గోడౌన్లను పరిశీలించారు. యాజమాన్యాలతో మాట్లాడి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు, యాజమాన్యాలకు తగు ఆదేశాలు జారీ చేశారు. తొడెమెలను రోడ్ల మీద, డ్రైన్లలో వేయరాదని, అలా వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొందరు తొడెమెలను దహనం చేస్తున్నారని, అటువంటి వారిని గుర్తించి భారీ అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్చి తొడెమెలు తీసే గూడౌన్లలో ఎక్కువ మంది మహిళా కార్మికులు పని చేస్తున్నారని, యాజమాన్యాలు వారికి త్రాగునీరు, టాయ్ లెట్స్ వంటి మౌలిక వసతులను కల్పించాలన్నారు. పర్యటనలో సిటీ ప్లానర్ రాంబాబు, ఈఈలు కోటేశ్వరరావు, డిఈఈలు శ్రీనివాస్, మధుసూదన్, కార్పొరేటర్ అడకా పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న మాజీ సీఎం జగన్

ప్రజాశక్తి తెనాలి

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం రాత్రి తెనాలి వచ్చారు. మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తనయుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్సార్‌సిపి అధినేత వైయస్ జగన్ తెనాలి ఏఎస్ఎన్ ఇంజినీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో జరిగిన వెడ్డింగ్ రిసెప్షన్‌లో నూతన వధూవరులు మధువంతి, సత్యనారాయణ చౌదరిలకు వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. శివ కుమార్ తో కొద్ది నిమిషాలు మాట్లాడారు. సాయంత్రం ఐదున్నర గంటలకు గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి బుర్రిపాలెం రోడ్డులోని ఏ ఎస్ ఎన్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలకు నేరుగా చేరుకున్న ఆయన వెంటనే వెనుతిరిగారు. కార్యక్రమంలో శివకుమార్ కుటుంబ సభ్యులతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

జొన్నను పరిశీలిస్తున్న మార్కెటింగ్ కమిషనర్ విజయ సునీత

పొలాల్లో మార్కెటింగ్ కమిషనర్ పర్యటన

తెనాలి పరిసర ప్రాంతాలలో రైతులతో మాటా మంతి

ప్రజాశక్తి - తెనాలి

మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఎం విజయ సునీత తెనాలి నియోజకవర్గంలో సోమవారం పర్యటించారు. తొలుత హాఫ్ పేట, కాజీపేట గ్రామాలు, తదుపరి కొల్లిపర మండల కేంద్రంలో పసుపు రైతులను, అత్తోట గ్రామంలో తెల్ల జొన్న రైతులను కలిశారు. రైతులు పండించిన పంటలు, దళారులు కొనుగోలు చేస్తున్న ధరలు, రైతు నష్టపోతున్న విధానం, రైతులకు గిట్టుబాటు అయ్యే ధరలను ఆమె రైతుల ద్వారా తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కన్నా తక్కువ ధరకు దళారులు కొనుగోలు చేస్తున్నట్లు ఆమె గుర్తించారు. అత్తోట గ్రామంలో తెల్లజొన్న రైతులతో మాట్లాడుతూ వారు విక్రయిస్తున్న ధరలను తెలుసుకున్నారు. ప్రస్తుతం వ్యాపారులు క్వింటాల్ రూ2, 200 నుంచి రూ. 2,250 వరకు కొనుగోలు చేస్తున్నట్లు రైతులు ఆమెకు వివరించారు. అదేవిధంగా కొల్లిపర మండల కేంద్రంలో పసుపు రైతులతో మాట్లాడి ధర వరలను తెలుసుకున్నారు. ప్రస్తుతం దుగ్గిరాల యార్డులో పసుపును విక్రయిస్తున్నామని, పసుపు రకాన్ని బట్టి క్వింటాళ్ళు రూ.8వేల నుంచి రూ.11 వేల వరకు ధర లభిస్తుందని, కనీసం క్వింటాల్కు రూ12 వేలు ధర లభిస్తే రైతుకు గిట్టుబాటు అవుతుందని ఆమెకు వివరించారు. గిట్టుబాటు ధరలు, రైతులు నష్టపోకుండా పెసర, జొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు మార్కెట్ మేనేజర్ తో ఆమె మాట్లాడారు. ఆమె వెంట మార్కెటింగ్ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు, సహాయ మార్కెటింగ్ సంచాలకులు బి రాజాబాబు, తెనాలి మార్కెట్ కమిటీ సెక్రటరీ జె.వి సుబ్బారావు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ జె కష్టారావు, జి డిసిఎంఎస్ గుంటూరు బిజినెస్ మేనేజర్ హరి గోపాల్, తెనాలి, దుగ్గిరాల మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి జ్ఞాపిక అందజేస్తున్న ప్రభాకర్ తదితరులు

ఆలపాటికి బార్ అసోసియేషన్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి ప్రాంత అభివృద్ధికి తోడ్పాటునందిస్తూ, ప్రజా శ్రేయస్సుకు మరింత కృషి చేస్తానని ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం తెనాలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. తొలుత బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్, సీనియర్ న్యాయవాదులు తాడిబోయిన శ్రీనివాసరావు, అన్నం పిన్నారావు, హరిదాసు గౌరి శంకర్, మహిళా న్యాయవాది జగదీశ్వరి జ్ఞాపికను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర సహాయ మంత్రి పెమ్మ సాని చంద్రశేఖర్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇరువురు తన గెలుపులో ప్రధాన భూమిక పోషించారన్నారు. కూటమి త్రయంతో తెనాలి ప్రాంత అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ తెనాలి బార్ అసోసియేషన్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని విన్నవించారు. అంతేకాకుండా తెనాలి నియోజకవర్గాన్ని జిల్లాగా మార్చాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని, ఈ విషయాన్ని ఎమ్మెల్సీగా శాసనమండలిలో నివేదించాలని పలువురు సీనియర్ న్యాయవాదులు అభ్యర్థించారు. కార్యక్రమంలో మద్ది మల్లికార్జున రావు, విజయ్ రెడ్డి, గుంటి సురేష్, పాల్, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

28న రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి తొమ్మిది నెలలు గడుస్తున్నా భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని భవన నిర్మాణ కార్మికుల పట్ల నిర్లక్ష్యం విడనాడాలని ఎపి భవన భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నరస రావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో ఈనెల 28న విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న భవన నిర్మాణ కార్మి కుల రాష్ట్ర సదస్సును జయప్రదానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిలార్ మసూద్ మాట్లా డుతూ భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన పెళ్లి కానుకలు, ప్రమాద, సహజ మరణాలకు సంబంధించిన పరిహారాలు నిలిచిపోయా యన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు టిడిపి హయాంలో చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లి కానుక పేరుతో సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే నిధులను వైసిపి నిలిపి వేసం దని వాటిని తక్షణమే పునరుద్ధరించాలన్నారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలను 1214 మెమో ద్వారా పూర్తిగా నిలిపేస్తూ కార్మికులకు తీరని ద్రోహం చేసిందన్నారు. వైఎస్ఆర్ బీమా, జగనన్న పెళ్లి కానుక ద్వారా రూ 1 లక్ష ఇస్తామనే హామీని విస్మరించిందన్నారు. దరఖాస్తు చేసుకున్న భవన నిర్మాణ కార్మికులు గుర్తింపు కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లాలో రూ 7 కోట్ల లబ్ధి భవన నిర్మాణ కార్మికులకు కలుగుతుందని దీనికి రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం విధానం మార్చుకోకపోతే భవన నిర్మాణ కార్మికుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాదరావు మాట్లాడుతూ మొదటి సంతకం సంక్షేమ బోర్డు అమలు కోసం పెడతానని హామీ ఇచ్చి ఇప్పటికీ నెరవేర్చ లేదన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కూటమి ప్రభు త్వం కార్మికుల ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కొమ్మల సురేష్, కోట ఆంజ నేయులు రామిశెట్టి ఆంజనేయులు, కాసు కోటిరెడ్డి, చావా శ్రీను, సుబ్బారావు, శ్రీను, సాల్మన్ రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిలార్ మసూద్

ధర్మన్నకు నివాళి అర్పిస్తున్న గార్డ్స్ సభ్యులు

గార్డ్స్ ఆధ్వర్యంలో కుసుమ ధర్మన్న జయంతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జ్ఞనేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో సోమవారం ఆ సంస్థ కార్యాల యంలో తొలి దళిత కవి, స్వాతంత్ర సమరయోధుడు,సామాజిక చైతన్య స్ఫూర్తి కుసుమ ధర్మన్న 126వ జయంతి కార్యక్రమం సోమ వారం నిర్వహించారు. ప్రముఖ సాహితీ విమర్శకులు, డా.పీవీ సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కుసుమ ధర్మన్న అనేక దళిత ఉద్ధరణ రచనలు చేసారని, మాకొద్దు ఈ నల్లదొరతనం అంటూ ఆనాటి స్వదేశీయుల మీదనే తిరుగుబా టు చేసిన ధైర్యశాలి ధర్మన్న అన్నారు. దళిత జాతి అభ్యున్నతి కోసం అనేక రచనలు చేసిన తొలితరం దళితకవి అని, డా.పీవీ కొనియాడారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షు లు గేరా యాకోబు, కార్యదర్శి పొనుగుబాటి బుల్లి బాబు, సభ్యులు నలమాల దానయ్య, వడ్లన చంద్రం, మాజీ ఏజెపి దాసరి చిట్టిబాబు, దార్ల బుజ్జిబాబు, న్యాయవాది ఇనగంటి నాగరాజు, బత్తుల విక్రమ్, షేక్ బాషా, షేక్ బాజీ, జి. వీరాంజ నేయులు, టి.వీరాంజనేయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గాదే రామకృష్ణారావు

పెన్షనర్ల బకాయిలను చెల్లించండి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పెన్షనర్ల అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి గాదె రామకృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పెన్షనర్స్ భవన్ లో నందా నరసింహయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్ సమావేశం లో రామకృష్ణారావు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పెన్షనర్లకు డిఎ, పిఆర్సి బకాయిలు పేరుకుపోయి ఉన్నాయ న్నారు. డిఎ, పిఆర్సి పొందకుండానే అనేకమంది పెన్షనర్లు చనిపోతున్నారని, ప్రభుత్వం వెంటనే విడుదల చేసి పెన్షనర్లను ఆదుకోవాలని కోరారు. సంఘం అధ్యక్షులు నందా నరసింహయ్య మాట్లాడుతూ పెన్షనర్లు ఈ హెచ్ఎస్ కార్డు ద్వారా పొందే ఉచిత వైద్య సౌకర్యాన్ని, కార్పొరేట్ హాస్పిటల్స్ నిర్వీర్యం చేశా యన్నారు. అనంతరం డాక్టర్ రామలింగారెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో పెన్షనర్లకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు హరనాథ్ బాబా, సీతారామయ్య, అంజయ్య, నరసయ్య, సుబ్బారావు, లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, ట్రెజరర్ గాలిబ్, సహాయ కార్యదర్శి గౌస్ మొహిద్దీన్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగంపై అధికారులు తనిఖీలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ప్లాస్టిక్ వాడకం నివారణలో భాగంగా సోమవారం మున్సి పల్ అధికారులు పట్టణంలోని పలు వ్యాపార సముదాయలపై తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మకాలు జరుపుతున్న వ్యాపాలకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం అమలులోకి తీసుకురావాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి నష్టం జరుగుతుందని, భూమిలో నీరు కలుషి తం అవుతుందని, క్యాన్సర్ ముప్పు ఎక్కువగా ఉంటుందనీ, పశు వులు ప్లాస్టిక్ తినడం వల్ల చనిపోతాయని, పట్టణ సుందరీకరణ కు కూడ ఈ ప్లాస్టిక్ కవర్లు హానికరమని అని తెలియజేశారు. 125మైక్రాన్ కంటే ఎక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లు మాత్రమే వినియోగించుకోవాలని అదికూడ రంగులు కవర్లు కూడ వాడ కూడదని అన్నారు. ప్రజలు బట్ట సంచులు లేదా నార సంచులు వినియోగించుకోవాలని సూచించారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకోండి

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు గ్రామంలోని దొడ్లేరు ఆర్‌ఎండ్‌బి రోడ్డు లోని ఎస్టీ కాలనీలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై అవగా హన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్య క్రమంలో పాల్గొన్న ఎపిఓ మాట్లాడుతూ జాతీయ గ్రామీ ణ ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు ఎంతో సహా యంగా ఉంటుందని, వెంటనే ప్రతి కుటుంబంలో18 సంవత్సరాల నిండిన ప్రతి వ్యక్తి ఉపాధి హామీ కార్డులు కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, ఆ తర్వాత కార్డు పొందిన వారు కొంతమంది గ్రూపులుగా ఏర్పడి పనికి వెళ్లాల్సి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు తక్కువగా కేటాయించడం వల్ల పేద ప్రజలు నష్టపోతున్నారని అన్నారు. 100 రోజులు పని దినాలు అంటే ఒక కుటుంబానికి సుమారుగా నెల రోజులు మాత్రమే పని కల్పించడం జరుగుతుందని, దాదాపు 3 నుండి 4నెలలపాటు సరిగా పని లేకుండా ఇబ్బందులు పడుతున్నారని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఈ పథకానికి కేంద్ర ప్రభు త్వం ఎక్కువ నిధులు కేటాయించి 200 రోజులకు పని దినాలను పెంచాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మల్లాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సంవత్సరం పంటలు కూడా దెబ్బతిన్నాయని, పనులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఉపాధి హామీ పనులు ప్రారం భించి, నిరుపేదలైన మమ్మలను ఆదుకోవాలని అధికా రులను కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం క్రోసూరు మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు, పస్తం మల్లయ్య ఫీల్డ్ అసిస్టెంట్ పైర్ల మాణిక్యరావు, ఆవుల గంగరాజు, తిరుపతమ్మ, మల్లసాయి, మల్ల తిరు పతిరావు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎపిఓ

ఆహారపు సంచులు పంపిణీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం బెల్లంకొండ వారి చెంచుకాలనీ ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా చెంచు తెగలకు వారికి ఆహారపు సంచులు పంపిణీ చేశారు. పని లేని కాలాలలో మూడు నెలలకో సారి రాష్ట్ర ప్రభుత్వం ఒక కుటుంబానికి రెండు ఆహారపు సంచులు పంపిణీ చేస్తారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఫుడ్ బాస్కెట్ స్కీం ద్వారా ఆహారపు సంచులను ఇస్తారు. కార్యక్రమం బెల్లంకొండ వారి పాలెం చెంచుకాలనీ ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తారు. ఈ ఆశ్రమం పాఠశాల ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ద్వారా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పాల్వాయి శ్రీనివాసులు సీనియర్ ఉపాధ్యా యులు టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాణ్యత గల కంది పప్పు, నూనె, చింతపండు, పల్లీ చిక్కి లాంటివి తొమ్మిది రకాల వస్తువులను ఆహారపు సంచుల రూపంలో పంపిణీ చేశారు. గిరిజనలు హర్షం వ్యక్తం చేశారు.

ఆహారపు సంచులు పంపిణీ చేస్తున్న శ్రీనివాసులు

రేషన్‌కార్డులు ఇకెవైసీ చేసుకోండి

ప్రజాశక్తి నాదెండ్ల

నాదెండ్ల మండలంలోని రేషన్ కార్డుదారుల లందరూ ఇకెవైసీపూర్తి చేసుకోవాలని నాదెండ్ల తహశీల్దార్ ఎవి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగు ఉన్న జాబితాను గ్రామముల వారీగా ప్రభుత్వం మీ రేషన్ డీలర్ల వద్దకు పంపిందని పేర్కొ న్నారు. జాబిత నందు నమోదైన వ్యక్తులు అందరు మీమీ రేషన్ షాపుల్లోని రేషన్‌డీలర్ మిషన్ ద్వారా ఇకెవైసి పూర్తి చేసు కోవాలని తెలిపారు. ఈ విషయంపై తహశీల్దారు కార్యా లయం లో ఈనెల 17వ తేదీ మండలంలోని రేషన్ డీలర్లకు, గ్రామ రెవిన్యూ అధికారులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. మీ రేషన్ డీలర్ల వద్ద గల జాబితాలను పరిశీలించు కొని ఇకెవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసుకోవాలని తహశీల్దారు పేర్కొన్నారు.


పోటీకి సిద్ధమంటూ జయ సంకేతం చూపిస్తున్న న్యాయవాదులు

న్యాయవాదులకు క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి సత్తెనపల్లి టౌన్ : గుంటూరు బార్ అసోసియే షన్ అధ్వర్యంలో సోమవారం నుండి జరుగుతున్న క్రికెట్ పోటీ లకు స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీ లలో పాల్గొన్నట్లు న్యాయవాదుల బృందం సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా క్రికెట్ పోటీలకు వెళుతు న్న పలువురు న్యాయవాదులకు వీడ్కోలు పలికారు. పోటీలలో స్థానిక బార్ అసోసియేషన్ విజయకేతనం ఎగుర వేయాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయ వాది సయ్యద్ అబ్దుల్ రహీం, ఏడుకొండలు, జె విజయ్‌కుమార్ న్యాయవాదులు ఉన్నారు.

విజేతలతో క్లబ్ అధ్యక్షులు అయితా వెంకట ప్రసాద్

విద్యార్థులకు డిబేట్ పోటీలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా స్థానిక సుగాలీ కాలనీలోని బ్రిలియంట్ పాఠశాలలో శనివారం 4,5,6 విద్యార్థులకు డిబేట్ కాంపిటీషన్స్ నిర్వహించి విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహు మతులను అంద జేసినట్లు క్లబ్ అధ్యక్షులు అయితా వెంకట ప్రసాద్ సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర విముక్తి కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసినరాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన మహావ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. కార్య క్రమంలో క్లబ్ కార్యదర్శులు కొత్త మాసు పూర్ణచంద్రరావు, ట్రెజ రర్ శనగపల్లి వెంకటేశ్వర్‌రావు వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరె క్టర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం, వాసవీ క్లబ్ సభ్యులు పొట్టి సుబ్బారావు, శిఖాకొల్లి రామారావు, పాఠ శాల డైరెక్టర్ మద్దిరాల శ్రీనివాసరావువిజయలక్ష్మిప్రిన్సిపాల్,పి.సాయికృష్ణ, పాల్గొన్నారు.

బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ సతీష్‌కుమార్


లబ్ధిదారునికి చెక్‌ను అందిస్తున్న మేనేజర్

ప్రజాశక్తి - మాచర్ల :

బ్యాంక్ ఖాతాదారులకు అందించే బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్‌బిఐ బ్రాంచీ మేనేజర్ సతీష్‌కుమార్ తెలిపారు. స్థానిక బ్యాంక్ ఆవరణలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ఖాతాదారు మరణించటంతో నామినీ ప్రేమ్‌కుమార్‌కు రూ. 2లక్షల చెక్కును సోమవారం ఉదయం అంద జేశా రు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ తమ ఖాతాదారు మందా కుమారి పిఎంజెజెబివై క్రింద ఏడాది కి రూ. 436 చెల్లించినట్లు తెలిపారు. మందా కుమారి మరణించటంతో నామీనికి బీమా మొత్తం రూ. 2లక్షలు చెల్లించినట్లు తెలిపారు. 18 నుండి 50 వరకు వయస్సు ఉన్న ఖాతాదారు ఈ పథకంలో చేరేందుకు అర్హత ఉంటుందన్నారు. ఖాతాదారుకు 65 సంవత్సరాలు వచ్చే వరకు ప్రతి ఏడాది ప్రీమియం చెల్లించవచ్చునని వివరిం చారు. ఈ పథకంలో చేరిన వారు ఏ రకమైన మరణానికి గురైనా వారికి స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఎస్‌బిఐ తమ ఖాతాదారులకు ప్రీమియమ్ రూ. 200 నుండి రూ. 2వేల వరకు చెల్లిస్తే ఖాతాదారునికి యాక్సిడెంట్ మరణా నికి రూ. 4 లక్షల నుండి రూ.40 లక్షల వరకు బీమా వర్తింప చేస్తుందన్నారు. ఖాతాదారులు బ్యాంక్‌కు వచ్చి నామినిని అప్‌డేట్ చేసుకొని తమకు అవసరమైన బీమా పథకంలో చేరి బ్యాంక్ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు పున్నారావు, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

పరీక్ష రాసి బయటికి వస్తున్న విద్యార్థులు

ఐదు కేంద్రాల్లో 626 మంది విద్యార్థులు హాజరు

ప్రజాశక్తి దుగ్గిరాల

మండల పరిధిలోని ఐదు పరీక్ష కేంద్రాలలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండల పరిధిలో 631 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 626 మంది హాజరయ్యారు. ఐదుగురు పరీక్షలకు హాజరు కాలేదు .జిల్లా కేంద్రం నుంచి వచ్చిన స్క్వాడ్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్యసిబ్బంది, పోలీస్ సిబ్బంది పర్య వేక్షణలో పరీక్షలు నిర్వహించారు. మండలానికి చెందిన అధికారులు కూడా స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పరీక్షలను పరిశీలించారు. తహశీల్దార్ సునీత ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు మండల విద్యాధికారి కె శ్రీనివాసరావు పరీక్షా కేంద్రాలను పరిశీలించిన వారిలో ఉన్నారు.

ప్రారంభమైన 'పది' పరీక్షలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

'పది' పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తెనాలిలో జరిగే అన్ని పరీక్ష కేంద్రాలు వద్ద విద్యాశాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెనాలి ఎంఈఓ-2 జయంతి బాబు తెలిపారు. స్థానిక కొత్తపేటలోని బాయ్స్ హైస్కూల్ పరీక్ష కేంద్రాన్ని ఆయన సోమవారం పరిశీలించారు. పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకున్న విద్యార్థులు తమ హాల్ టికెట్లను పరిశీలించుకున్నారు. విద్యార్థులు తమ వెంట తెచ్చుకున్న వాటర్ బాటిళ్లు, స్మార్ట్ వాచ్‌లను లోపలికి అనుమతించలేదు. ఎంఈఓ మాట్లాడుతూ తెనాలి పరిధిలో మొత్తం 3665 మంది పరీక్షలకు హాజరౌతున్నట్లు తెలి పారు. కొత్తపేట బాలురోన్నత పాఠశాల చీఫ్ ఎక్జామినర్ షేక్ మౌలాబీ పర్యవేక్షణలో విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి లోపలికి అనుమతించారు.

ప్రజాశక్తి, పెదనందిపాడు: పెదనందిపాడు జడ్పీ పాఠశాలలోని నెంబర్ 54149 పరీక్షా కేంద్రంలో 220 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాసేందుకు హాజరు కావాల్సి ఉండగా 220 మంది హాజరయ్యారని, మండలంలోని అబ్బినేనిగుంట పాలెం జడ్పీ పాఠశాలలోని 14150 పరీక్ష కేంద్రంలో 94 మంది హాజరు కావలసి ఉండగా 93 మంది హాజరయ్యారని, ఎంఈఓ 1., ఎంఈఓ2 మండల ఆర్ఐ సాహితీ మోహన్ తెలిపారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

మేడికొండూరు మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాలలో 777 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ 2 అబ్దుల్ అలీమ్ తెలిపారు. నాలుగు పరీక్షా కేంద్రాలలో మొత్తం విద్యార్థులు 791 మంది హాజరు కావలసి ఉండగా 14 మంది గైర్హాజరయ్యారు అని తెలిపారు.

పుస్తకావిష్కరణలో పాల్గొన్న విసి గంగాధర్ రావు, తదితరులు

పరిష్కార దిశగా సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్య ?

ప్రజాశక్తి- తాడేపల్లి

ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్య కొంతమంది టిడిపి నాయకులు పరిష్కారం చేస్తామని చెప్పడం సంతోషంగా ఉందని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ చెప్పారు. సోమవారం దీక్ష శిబిరం వద్ద ఆయన మాట్లాడారు. ఫ్యాక్టరీకి సంబంధించిన ప్రతి కార్మికుడికి రూ 50 లక్షలు ఇప్పిస్తామని ఒకసారి, రూ 30 లక్షలు ఇప్పిస్తామని మరోసారి మాట్లాడు తున్నా రని తెలిపారు. కార్మికుల సమక్షంలో నిష్పక్ష పాతంగా చర్చలు జరిపి కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నా రు. దీక్షలు సోమవారం నాటికి 104 రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎం శివకుమారి, ఎస్.కె ఇమాంబి, పి బుజ్జి, యురమణ, డిమల్లేశ్వరి కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడే పల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయ కులు స్టీవెన్, కెఆదినారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎండి రహీమ్ తుల్లా, నాగేశ్వరరావు నాయక్, వై సుబ్బారావు, ఎం ఆశీర్వాదం, వై యహెూవా, టి నాగేశ్వరరావు, ఎన్ సుబ్బారావు, సాంబయ్య, టీ దుర్గ భవాని, వై రమాదేవి, ఎం శారద, వి రిబ్కా, కె అంకమ్మ, బి బుజమ్మ, వి లక్ష్మి, డి బేబమ్మ, రమణ, సారమ్మ పాల్గొన్నారు.

కెఎల్‌యులో క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ పైథాన్‌లపైన కార్యశాల

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఆచార్య సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

కేఎల్‌డీమ్డ్ విశ్వవిద్యాలయ, ఏపీ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ సంయుక్తంగా యూనివర్సిటీ బీసీఏ విద్యార్థు లకు క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ పైథాన్‌లలో నైపు ణ్యాలను మెరుగు పరిచేందుకు ఆరు రోజుల కార్యశాలను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే.సుబ్రహ్మణ్యం జ్యోతి ప్రజ్వ లనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కార్యశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నుండి వచ్చిన నలుగురు ట్రైనర్‌లు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నా రని, శిక్షణ ద్వారా విద్యార్థులుఉపాధి అవకాశాలను పొందుతారని, ఉన్నత విద్యావకాశాలు మెరుగుతాయని సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సు లర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీ ఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంక ట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, స్కిల్ డెవలెప్ మెంట్, స్టూడెంట్స్ ప్రోగ్రెషన్ డీన్ ఆచార్య డాక్టర్ ఎ. శ్రీనాథ్, బీసీఏ విభాగ అధిపతి డాక్టర్ భగవాన్, అధ్యా పకులు రామకృష్ణ, హేమలత, సిధార్థ రెడ్డి పాల్గొన్నారు.

ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం మండలంలోని 113 తాళ్లూరు గ్రామం లోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో నూతన ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్య క్రమం సోమవారం జరిగింది. ఉదయం నుంచి ఆల యం లో అర్చకులు, వేదపండితులు నిర్వహిం చిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ దంపతుల పాల్గొన్నారు. వీరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగ తం పలికారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవాచన, రత్నన్యా సము, అగ్నిధ్యానము, ఉక్త హెూమములు, పూర్ణాహుతి, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాలస్వామి వారి శాం తి కళ్యాణం, పూజలు నిర్వహించారు. వేదపండితుల వేద మంత్రోచ్చరణల మధ్య ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠింప చేశారు. డేగల ప్రభాకర్ మాట్లాడుతూ రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని ప్రభాకర్ కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అర్చకులు బి.ప్రసన్న మూర్తి, వేదపండితులు బి.పవన్ కుమార్, దేవాదాయశాఖ అధికారి జక్కా శ్రీనివాసరావు, 113 గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవకులకు ఘనంగా సన్మానం

ప్రజాశక్తి చేబ్రోలు

మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎనిమిది వసం తాలు పూర్తి చేసుకుని తొమ్మిదవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పలు రాష్ట్రాల్లో స్వచ్ఛందం గా సర్వీస్ చేస్తున్న 150 మంది వివిధ సంస్థల ప్రతినిధు లకు గౌరవ సన్మాన కార్యక్రమాలు సోమవారం పొన్నూరులో నిర్వహించినట్లు పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమలశెట్టి ఉమాశంకర్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్ , ఒడిశా రాష్ట్రాలలో స్వచ్ఛం దంగా సర్వీస్ చేస్తున్న ఎన్జీవోలను ది కిరాణా మర్చంట్ అసోసియేషన్ పొన్నూరు హాల్లో స్వచ్ఛంద సంస్థలలోని ప్రతినిధులకు అవార్డు సర్టిఫికెట్లు, షీల్డ్, మెడల్, దుశ్శావా లతో సత్కరించారు. ముఖ్య అతిథులుగా అంతరిక్ష శాస్త్రవేత్త జనసేన సీనియర్ నాయకులు చందు సాంబశివరావు, మచిలీపట్నం పార్లమెంట్ సమన్వయకర్త బి పార్వతీ నాయుడు నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ చైర్మన్ కె కల్పన, ఆంధ్ర రేఖ చైర్మన్ మార్క్ వసంత, రాక్వెల్ గ్రూప్స్ బొప్ప శేష తలపసాయి, గగనశ్రీ రంగిశెట్టి రమేష్, మంగళగిరి జనసేన నాయకులు తిరుమల శెట్టి కొండయ్య, ఏఐటీయూ నాయకులు ఆరేటి రామారావు, సహాయ కార్య దర్శి రాజనాల యశ్వంత్ తేజ , ట్రెజరీ చిలకపాటి సింహాద్రి, ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయకుమార్, కొసన శీను పందిటి భాస్కర్ పాల్గొన్నారు.

వివిధ సంస్థల ప్రతినిధులను సన్మానిస్తున్న అతిథులు

పుస్తకావిష్కరణలో పాల్గొన్న విసి గంగాధర్ రావు, తదితరులు

పుస్తకాన్ని ఆవిష్కరించిన ఏఎన్‌యు విసి

ప్రజాశక్తి, పెదనందిపాడు: పిఎస్ కళాశాల పెదనందిపాడు ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వీరరాఘవయ్య తన రిసర్చ్ వర్క్ సంద ర్భంగా రాసిన పుస్తకాన్ని సోమవారం ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కే.గంగాధర్ రావు ఆవిష్క రించారు. కార్యక్రమంలో రీసర్చ్ సూపర్వైజర్ ప్రొఫెసర్ ఆర్. శివరామ ప్రసాద్, రిజిస్టర్ ప్రొఫెసర్ జి. సింహాచలం, రెక్టార్ ప్రొఫెసర్ కె రత్నషిలా మణి పాల్గొన్నారు. వీర రాఘవయ్య మాట్లాడుతూ ఈ రీసెర్చ్‌కి సహాయ సహకారాలు అందించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతికి రీసెర్చ్ సూపర్వైజర్‌కి, పెదనందిపాడు కళాశాల పాలకవర్గం అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ, సెక్రెటరీ, కరెస్పాండెంట్ డా.లావు రత్తయ్య, ట్రెజరర్ లావు ఆదిశేషయ్య , వైస్ ప్రెసిడెంట్ మందడి చలపతి రావు , జాయింట్ సెక్రెటరీ నర్రా బాలకృష్ణ, పాలకవర్గ సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.


కమిషనర్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కమిషనర్ అలీంబాషాకు సత్కారం

ప్రజాశక్తి మంగళగిరి

తాడేపల్లి కనకదుర్గమ్మ వారధి వద్ద కృష్ణానదిలోని శ్రీ భవాని జల శంకర ఆలయ ప్రాంతంలో ఇటీవల మహా శివరాత్రి సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా రోడ్డు, పారిశుధ్య పనులు చేయించిన నగర కమిషనర్ అలీం బాషాను ఆలయ కమిటీ సత్కరించింది. సోమవారం స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమంలో భాగంగా ఆలయ పరి సర ప్రాంతాలలో పరిశీలనకు వచ్చిన కమిషనర్‌ను ఆల యంలో కమిటీ సభ్యులు సత్కరించారు. అనంతరం మెయిన్ రోడ్డు వద్ద నుంచి ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణం జరిపి, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని దేవస్థానం కమిటీ ప్రతినిధులు కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ శివన్నారాయణ, కార్యదర్శి గోపాలకృష్ణ, కమిటీ సభ్యులు బాలు, సుబ్బా రావు, శ్రీనివాసరావు, బసవరాజు, సురేష్, వెంకటేశ్వర రావు, బాబ్జి పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ కన్నీటి పాదయాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి మంగళగిరి : ప్రభుత్వాలు మారుతున్నా అగ్రిగోల్డ్ బాధితుల సమ స్యలు పరిష్కారం కావడం లేదని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మంగళగిరి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు చిన్ని తిరుపతయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు చిన్ని తిరుపతయ్య, అధ్య క్షులు చక్రధర్‌బాబు, నియోజకవర్గ కార్యదర్శి కే భాస్కర్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికల మేని ఫెస్టోలో ఇచ్చిన మాట తప్పి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19వ తేదీన తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి విజయవాడ ధర్నా చౌక్ వరకు జరుగు అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాద యాత్రలో ప్రతిఅగ్రిగోల్డ్ బాధితుడు పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

మరోసారి మోసపోయిన చేనేతలు

ప్రజాశక్తి మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో చేనేతలకు రూ.138 కోట్ల మాత్రమే కేటాయించి చేనేతలను మరోసారి మోసం చేశారని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమ వారం మంగళగిరి పట్టణంలోని సిపిఐ కార్యాలయం వద్ద నుంచి చేనేతలు గౌతమ బుద్ధ రోడ్డు మీదగా అంబేద్కర్ విగ్రహం వరకు అర్ధనగ్నంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బడ్జెటును సవరించి చేనేత రంగానికి రూ.2 వేలకోట్లు కేటా యించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘా లకు పలు రాయితీల రూపంలో ప్రభుత్వం చెల్లించ వలసిన రూ. 172 కోట్లకు సంబంధించి బడ్జెట్లో ప్రస్తావన లేకపోవ డం బాధాకరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గజవల్లి వెంకటకృష్ణ, సిపిఐ మంగళగిరి పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఏపీ చేనేత కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దొడ్డి ఈశ్వరరావు, సంఘనాయకుడు మునగాలహరి, కొల్లి కిషోర్, బండినాగేంద్రరావు, నందం సుబ్రహ్మణ్యం, వంగర ఉమా మహేశ్వరావు, బి మోహన్‌రావు పాల్గొన్నారు.

అర్ధనగ్న నిరసన ర్యాలీలో చేనేతలు

స్వచ్ఛ మంగళగిరిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

స్వచ్ఛ మంగళగిరిపై ప్రజలలో అవగాహన

ప్రజాశక్తి మంగళగిరి

స్వచ్ఛ మంగళగిరి పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లుగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్ ఆలిం భాష సోమవారం తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదే శాలు అనుగుణంగా పరిసరాల పరిశుభ్రత ప్లాస్టిక్ నియంత్ర ణపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ నెలరోజుల పాటు 65 సచివాలయం పరిధిలో కార్యక్రమాన్ని మంగళగిరిలో నిర్వహిస్తు న్నట్లుగా తెలిపారు. అందులో భాగంగా గౌతమ్ బుద్ధ రోడ్ లోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద నుండి కొత్తపేట రామాలయం సెంటర్ వరకు పరిసరాల పరిశుభ్రత ప్లాస్టిక్ నియంత్రణ పై అవగాహన కల్పిస్తూ తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చెత్త బండికి ఇవ్వాలని ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహిం చారు. చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దాలని నినాదంతో ర్యాలీ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ సిబ్బంది ,టిడిపి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్‌జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

ఎడ్యుతంత్ర కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాలలోని 42 మంది విద్యార్థులు రూ.6 లక్షల నుండి రూ.8 లక్షల ప్యాకేజితో ఉద్యోగాలు పొందారని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీ మోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని తెలిపారు. దీంతో ప్రస్తుత విద్యా సంవత్సరంలో వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన వారి సంఖ్య 745కు చేరుకుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులతోపాటు, సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

సమాజ హిత పరిశోధనలు అవసరం : విసి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఉత్తమ పరిశోధనలకు కేంద్రంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం భాసిల్లుతోందని ఎ ఎన్ యు ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు తెలిపారు. సోమవారం కామర్స్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ పీఠాధిపతి ఆచార్య రామినేని శివరామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో పి.ఎ.స్ కళాశాల పెదనందిపాడు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వీర రాఘవయ్య వెలువరించిన పరిశోధనాత్మక గ్రంథంను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ సమాజానికి సాంకేతికతపై అవగాహన ఏర్పడేలా సమాజ హిత పరిశోధనలు నేటి కాలంలో ఎంతో అవసరమని సూచించారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య కె రత్నషీలామణి విదేశాలలో సైతం ప్రఖ్యాతిగాంచిన క్రౌన్ పబ్లిషర్స్ వారు పుస్తకం పబ్లిష్ చేయడం పై హర్షం వ్యక్తం చేశారు.ఎఎన్‌యు రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం మాట్లాడుతూ ఆచార్య రామినేని శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నో పరిశోధనలు ఆవిష్కృతం కావాలని అభినందించారు. పుస్తక రచయిత ప్రిన్సిపాల్ జి వీర రాఘవయ్య తనకు మార్గ నిర్దేశకత్వం వహించిన ఆచార్య రామినేని శివరాం ప్రసాద్ సహాయ సహకారాలు అందించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర రావు,రెక్టార్ ఆచార్య కె రత్న షీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం లకు ధన్యవాదాలు తెలిపారు.

విజ్ఞాన్స్ వర్సిటీ అధ్యాపకురాలికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

హిమబిందును అభినందిస్తున్న వీసీ తదితరులు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూని వర్సిటీలోని బయోమెడికల్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కటికల హిమబిందుకు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించి ందని వీసీ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ సోమ వారం తెలిపారు. ఈసంద ర్భంగా వీసీ మాట్లాడుతూ హిమ బిందు 'డిజైన్ ఆఫ్ సీమాస్ ఎపీరెటినల్ విజన్ రీస్టోరేషన్ సిస్టమ్' అనే అంశంపై ఆమె పరిశోధన చేశారని, ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టీ.పిచ్చయ్య, బెంగళూరులోని అల్లియన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జీ.రమణమూర్తి సంయుక్త గైడ్‌గా వ్యవహరించారని తెలిపారు.

మలినేనిలో ఆరు రోజుల శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

శిక్షణలో మాట్లాడుతున్న శిక్షకులు

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో ఇసిఇ విభాగం మూడో సంవత్సరం విద్యార్థులకు పైథాన్ ప్లాస్క్ ఉపయోగించి ఫుల్ స్టాక్స్ డెవలప్‌మెంట్‌పై ఆరు రోజుల శిక్షణా తరగతులు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఐఈఈఈ, ఐఈటిఇ, ఐటిసి సౌజన్యంతో శిక్షణ నిర్వహి స్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు తెలిపారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్స్ జి.కిరణ్మయి, పిజివి.కౌశిక్, కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్లు పాల్గొన్నారు.

27న ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న గంగాధర్‌రావు

ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరి ంచాలని కోరుతూ ఈనెల 27న విజయవాడ, ఆర్టీసి వీసీ అండ్ ఎండి కార్యాల యం వద్ద జరిగే మహాప్రదర్శనను జయ ప్రదం చేయాలని ఎపిఎస్ ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసి యేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.గంగా ధరరావు పిలుపు నిచ్చారు. గుంటూరులో సోమవారం నిర్వహించిన సమావేశంలో గంగాధర్ మాట్లాడుతూ 2020-24 మధ్య రిటైర్ అయిన వారికి లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలు చెల్లించాలన్నారు. 1996 నుండి 2014 వరకూ హైయ్యర్ పెన్షన్ కోసం కార్మికుల జీతాలలో ఆర్టీసి యాజమాన్యం కోత విధించిందని, కానీ హైయ్యర్ పెన్షన్ ఇవ్వలేదన్నారు. తీసుకున్న సొమ్ము తిరిగి చెల్లించలేదన్నారు. నేటికి 10 సంవత్సరాలు దాటిపోతుందని, పిఎఫ్ ట్రస్ట్ బర్కత్‌పురా వారితోమాట్లాడి డబ్బు వాపసు ఇప్పించేందుకు కృషి చేయాలన్నారు. ఉద్యోగుల భార్యలు మరణించినా మట్టిఖర్చులు రూ.25వేలు ఇవ్వాలని, సూపర్ లగ్జరీలో రిటైర్డ్ ఎంప్లాయీస్, వారి భార్యలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని కోరారు. హైయ్యర్ అర్జీదారులు డిడిలు కట్టిన వారికి పెన్షన్, అరియర్స్ వెంటనే ఇప్పించాలని కోరారు. ఇతర వివిధ రకాల రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జరిగే మహాప్రదర్శనలో రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రెజరర్ జి.రాజారావు, జిల్లా కార్యదర్శి బి.నాగేశ్వరరావు, అధ్యక్షులు పి.శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారులకు చెప్పకుండా ఫిర్యాదును మూసేయొద్దు

అర్జీదారులకు భోజనం వడ్డించిన కలెక్టర్

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 217 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి పిటీషన్‌ను పరిష్కరించే క్రమంలో పిటీషనర్‌ను సంప్రదించకుండా ఫైల్ మూసివేయకూడదని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జేసీ ఎ.భార్గవ్‌తేజ, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, గంగరాజు, డిఆర్ఓ షేక్. ఖాజావలి ప్రజల నుండి 217 ఫిర్యాదులు స్వీకరించారు. తొలుత పెండింగ్ అర్జీలపై కలెక్టర్ సమీక్షించారు. కార్యక్రమంలో జెడ్పి సిఇఓ జ్యోతిబసు, సిపిఓ శేషశ్రీ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులకు భోజనం...

గ్రీవెన్స్‌కు వచ్చే బాధితుల కోసం అక్షయపాత్ర కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అర్జీదారులకు స్వయంగా భోజనం వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి..

12వ పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేసి, మధ్యంతర భతి ప్రకటించాలని ఏపీ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి పత్రం అందించారు. 2023 జులై1 నుంచి పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేయలేదని జిల్లా అధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. 2018 జులై 1 నుంచి పెన్షనర్లకు రావాల్సిన డి.ఆర్ బకాయిలు, 2020 ఏప్రిల్ నుంచి రావాల్సిన పిఆర్‌సి బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. గత పిఆర్‌సిలో తగ్గించిన అడిషనల్ క్వాంటం పెన్షన్ పూర్వ పద్ధతిలో 70 సంవత్సరాలుదాటిన వారికి 10 శాతం, 75 సంవత్సరాలు దాటిన వారికి 15 శాతం పునరుద్ధరణ చేసి ఇప్పించాలని కోరారు. ఈహెచ్ఎస్ కార్డుపై వైద్యం చేయలేమని, మెడికల్ రియంబర్స్మెంట్‌పై చేయించుకోమని హాస్పిటల్స్ చెబుతున్నాయన్నారు. ఆర్థిక వెసులుబాటు లేక చాలామంది వైద్యం చేయించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈహెచ్ఎస్ కార్డుపై నగదు రహిత వైద్యం పూర్తిస్థాయిలో అందేలా చూడాలని కోరారు.

ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలి..

గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు రాజధాని ప్రాంతంలో ఇచ్చిన ఇళ్ల స్థలాలు చూపనందున ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వాలని కోరుతూ వెనిగళ్లకు చెందిన లబ్దిదారులు కలెక్టర్‌కు అర్జీ అందచేశారు.ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వెనిగళ్లలో ప్రైవేటు ల్యాండ్‌లో గుడారాలు వేసుకొని నివాసం ఉంటున్నామని, గత ప్రభుత్వం రాజధానిలో 70 మందికి స్థలాలు కేటాయించి, పట్టాలు ఇచ్చారన్నారు. కానీ తర్వాత కోర్టు కేసు ఉందని స్థలాలు చూపించలేదన్నారు. ప్రస్తుతం ఉంటున్న ప్రైవేటు ల్యాండ్ యజమాని భూమిని అమ్ముకోవాలని ఖాళీ చేయమంటున్నారని, కావున తమకు ప్రత్యామ్నాం చూపాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ ఎం.చిన్నప్ప, సిటీ కోఆర్డినేటర్ వి.రవితేజ, మహిళా కోఆర్డినేటర్ ఎం.హేమలత, లబ్దిదారులు ఉన్నారు.

వైద్య మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎన్‌టిఆర్ వైద్యసేవ విభాగంలో పనిచేస్తున్న వైద్య మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలని కోరుతూ గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. జిల్లాలో 108 మంది మాకు కనీస ఉద్యోగ భద్రత లేదన్నారు. అవుట్‌సోర్సింగ్ నుంచి కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చాలని కోరారు.అలాగే రూ.దాదాపు 17 సంవత్సరాల నుండి పనిచేస్తున్నా రూ.15వేలకు మించి వేతనం లేదన్నారు. వేతనాలు పెంచాలని కోరారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.15 లక్షల పరిహారం, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో జాకీహుస్సేన్, అమర్ శ్రీనివాస్, శివకుమారి తదితరులున్నారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 62 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్‌లో ప్రజలు ఇస్తున్న అర్జీలను శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్ ద్వారా ఫోన్‌లో 21 అర్జీలు, అనంతరం కౌన్సిల్ హాల్లో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి నేరుగా 41 అర్జీలను స్వీకరించారు.అర్జీలను ఆయా విభాగాల అధికారులకు అందించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, డిసిపి సూరజ్, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఉపా సెల్ పిఓ రామారావు, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ విజేత విజయవాడ బ్లూస్ జట్టు

ప్రజాశక్తి-గుంటూరు

పొత్తూరులోని ఎసిఎంఇ స్కూల్లో సోమవారం జరిగిన ఓపెన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో విజయవాడ బ్లూస్ జట్టు విజేతగా నిలిచింది. విజేతకు రూ.25వేలు నగదు బహుమతి అందచేశారు. రెండో విజేతగా గుంటూరు ఎఫ్‌సి జట్టు నిలిచి రూ.20వేలు నగదు బహుమతి గెలుచుకుంది. ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ రన్నరప్‌గా నిలిచి రూ.15వేల బహుమతి అందుకుంది. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సౌగంధ్‌కృష్ణ నందమూరి, గుంటూరు ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.క్రాంతికుమార్, సంజీవని హాస్పిటల్ ఎండి డాక్టర్ యడ్లపల్లి సుబ్రహ్మణ్యం పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు.

విజేతగా నిలిచిన జట్టు